www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 9 మే 2024 8 పేజీలు
తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

ప్రలోభ పెట్టు.. ఓటు పట్టు..

నగదు పంపిణీకి అభ్యర్థుల ప్రయత్నాలు
ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కొనుగోలు?
మద్యం, విందులు షరా మామూలే

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. చివరకు అడ్డదారులు తొక్కయినా విజయం సాధించాలనే పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. అందుకే ఓటర్లను పెద్ద ఎత్తున ప్రలోభాలకు గురి చేసేందుకు పన్నాగాలు పన్నుతున్నారు. ఈ విషయంలో ప్రధానంగా వైసిపి ఒక అడుగు ముందే ఉందని ప్రచారం జరుగుతోంది.

తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న వైసిపి ఓటర్లను ఒత్తిడి చేసైనా ప్రలోభాల గురి చేసేందుకు సిద్ధంగా ఉంది. చేసి చూపిన అభివద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓట్లు వేయండని అడగాల్సిన అధికార పార్టీ అభ్యర్థులు మరోసారి ఎలాగైనా అసెంబ్లీలో అడుగు పెట్టాలని లక్ష్యంతో ప్రలోభాలకు తెర లేపుతున్నారు. ఇప్పటికే బ్యాలెట్ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసిన అధికార పార్టీ ఇక సాధారణ ఓటర్లపై దష్టిని సారించింది. తునిలో మంత్రి దాడిశెట్టి రాజా అనుచరులు మహిళలకు చీరలు, కొంత నగదు పంపిణీ చేస్తున్నట్లు ఇటీవల ఆరోపణలు వచ్చాయి. కాకినాడ స్మార్ట్ సిటీలో ఇప్పటికే కొన్ని డివిజన్లలో ఓటుకు రూ.3 వేల చొప్పున బలవంతంగా ఓటర్లకు పంపిణీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అంతే కాక కొన్ని నియోజకవర్గాల్లో వచ్చేది మళ్లీ తమ ప్రభుత్వమే అని ఓటుకు వేయకపోతే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని అధికార పార్టీ నేతలు కొన్ని వర్గాలను బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల పోస్టల్ బ్యాలెట్ ఓట్ల విషయంలో కొంత గందరగోళం జరిగింది. ఉద్యోగులను అధికార పార్టీ అభ్యర్థుల అనుచరులు బెదిరించినట్లు కొన్నిచోట్ల ఆరోపణలు వచ్చాయి. ఇటు టిడిపి, జనసేన అభ్యర్థులు కూడా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందంటూ ప్రచారం చేస్తున్న ఆ పార్టీల అభ్యర్థులు వర్గాలవారీగా పెద్దలను పిలిపించి వారిని ఒత్తిడికి గురి చేసి ఓట్లను వేయించుకునే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇప్పటికే ఆయా సామాజిక వర్గాలకు చెందిన కుల పెద్దలకు పెద్ద ఎత్తున సొమ్ములు ఆశ చూపినట్లుగా ప్రచారం జరుగుతోంది. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పోటీ చేస్తుండడంతో అధికార పార్టీ ఈ నియోజకవర్గంపై పూర్తి ఫోకస్ పెట్టింది. నియోజవర్గవ్యాప్తంగా ప్రజా ప్రతినిధులకు కొంత నగదును ముట్ట జెప్పి నట్లుగా ఆరోపణలు విని పిస్తున్నాయి. ఎన్నికలకు మరో మూడు రోజులే సమయం ఉండడంతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు రంగం సిద్ధం చేసినట్టు ప్రచారం జరుగుతుంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తరపున ఆయన అనుచరులు సైతం ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు అన్ని మార్గాలనూ ఎంచుకున్నారు. అధికార పార్టీ నుంచి భారీగా చేరికలపై దష్టిని పెట్టిన కూటమి నేతలు పార్టీలోకి చేరిన వారికి పెద్ద ఎత్తున నగదును ముట్ట చెప్పినట్లుగా విమర్శలు అధికార వైసిపి నేతలు నుంచి వినిపిస్తున్నాయి. ఇటు రావులపాలెం అలమూరు, కొత్తపేట తదితర ప్రాంతాల్లో అధికార పార్టీ అభ్యర్థి అనుచరులు చీరలు, నగదును పంపిణీ చేస్తున్నారు. రాజానగరం నియోజకవర్గం జక్కంపూడి రాజా అనుచరులు సీతానగరంలో ఇంటి స్థలాలు ఇస్తామని కొంతమందికి స్థలాలు చూపించడం చర్చనీయాంశంగా మారింది.

తాగునీటి కోసం నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలోని విలస దుర్గ కాలనీ వాసులు తాగునీటి కోసం ఖాళీ బిందెలతో బుధవారం నిరసన తెలిపారు. అమలాపురం నుంచి ముక్తేశ్వరం వెళ్లే ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో రోడ్డుకు అడ్డంగా నిలబడి నిరసన తెలిపారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో అయినవిల్లి ఎస్ఐ రాజేష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. సమస్య పరిష్కరించినందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసనకారులు ఆందోళన విరమించారు. వేసవికాలం కారణంగా కొన్ని రోజులుగా తాగునీరు అందకపోవడంతో నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు పంచాయతీ అధికారులకుచ దృష్టికి తీసుకెళ్లినా తాగునీరు అందించేందుకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదని తెలిపారు. తాగునీరు కొనుక్కుని తాగే పరిస్థితి నెలకొందని కనీసం తాగునీరు తాత్కాలికంగా అందించేందుకు అయినా చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులతో టిడిపి నాయకులు అక్కిశెట్టి దుర్గరావు మాట్లాడారు అధికారుల దృష్టికి తీసుకెళతానన్నారు.

పామర్రు హై స్కూల్ గ్రౌండ్‌లో నీట మునిగిన ధాన్యం రాశులు

నేలవాలిన చేలు.. తడిసిన ధాన్యం

10లో

ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఎన్నికల పరిశీలకులు

పోలింగ్ ఏర్పాట్లపై పరిశీలకుల సమీక్ష

ప్రజాశక్తి-రాజానగరం

పోలింగ్ ముందు తర్వాత రోజు స్ట్రాంగ్ రూమ్‌ల్లో సెక్యూరిటీ ఏర్పాట్లపై సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం, కమల్‌కాంత్ సరోఛ, పోలీసు పరిశీలకులు బలరాం మీనా, కలెక్టర్ కె.మాధవీలత, ఎస్‌పి పి.జగదీష్‌తో బుధవారం సమీక్ష నిర్వహించారు. కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు, మైక్రో అబ్జర్వర్స్ సేవలు తదితర అంశాలపై చర్చించారు. జిల్లా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 1,577 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ తర్వాత బ్యాలెట్ యూనిట్స్, యూనివర్సిటీ 2లో..

కార్టూ'నిజం'

నిత్యావసరాల ధరలు పెరిగాయని గోలెట్టే బదులు బంగారం ధరలు తగ్గాయ్.. కొనుక్కోవచ్చుగా..!!

ర్యాంకులు సాధించిన విద్యార్థులతో అకడమిక్ డైరెక్టర్ సతీష్ బాబు, ప్రిన్సిపల్ శ్రీహరి

పాలిసెట్ ఫలితాల్లో తిరుమల టాప్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ఎపి ప్రభుత్వం నిర్వహించిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షా ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని తిరుమల విద్యార్థులు 120 మార్కులకు 120 మార్కులతో స్టేట్ ఫస్ట్, ఇతర ఉత్తమ ర్యాంకులు సాధించారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. జె.యశ్వంత్ సాయి, సిహెచ్‌ఎన్‌విఎస్ వర్షిణి స్టేట్ ఫస్ట్ ర్యాంకును, 120 మార్కులకు గాను 119 మార్కులతో జి.ప్రభవ్ తేజ, డి.శ్రీవేద్ స్టేట్ 7వ ర్యాంకును సాధించారని చిట్టూరి త్రివేణి, ఈడుపుగంటి వంశీధర్, పదిలం వెంకట నాగ సూర్య ధావన్ స్టేట్ 14వ ర్యాంకును, గన్నంనీడి వాత్సల్య స్టేట్ 21వ ర్యాంకును, మోకరాల కష్ణ శ్రావణ సాకేత్, మంగు సాయి కిరణ్ సుబ్రహ్మణ్యం రాష్ట్ర స్థాయి 24వ 2లో..

FORMAT –C1

(For Candidate to publish in newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES:

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **AITHABATHULA ANANDARAO,**
S/o. Subbarao, D.No. 4-151/1,
Aithabathulavari peta, S.Yanam Village,
Uppalaguptam Mandal,
Dr. B.R.Ambedkar Konaseema District-533213

Name of political party : **TELUGU DESAM**
(Independent Candidates should write "Independent" here)

Name of Election : **General Election-2024 (APLA)**

*Name Constituency : **44-AMALAPURAM (SC) ASSEMBLY CONSTITUENCY**

I, **AITHABATHULA ANANDA RAO** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Judicial 1st Class of Magistrate, Anaparthi (Charge Sheet not yet filed)	**Cr. No. 41/2023** Biccavolu PS, Dt. 17-02-2023, Charge Sheet not yet filed	Charge Sheet not yet filed (Investigation Pending)	**U/S 143, 353, R/W 149 IPC of Biccavolu PS.** The Accused obstructed the Police while dis-charging their duties and allow the procession of Sri N.Chandrababu Naidu on 17-02-2023 under the programme of IDEMI KHARMA
2.	Judicial 1st Class Magistrate, Amalapuram (Charge Sheet was not numbered)	**Cr. No.285/2022** of Amalapuram Town Police Station, Dt. 30-09-2022 Charge Sheet filed on	Charge Sheet filed on 31-10-2022, Judicial First Class Magistrate Amalapuram, and Await for Numbering of Charge Sheet	**U/S 341, R/W 34 IPC of Amalapuram Town PS** On 30th September, 2022 at about 4.15 pm during the course of name change of NTR Health University the accused placed a Dharma at Clock Tower Centre, Amalapuram and caused obstruction to the traffic.
3.	Judicial 1st Class Magistrate, Amalapuram	**CC. No.2520/2022 And Cr.No. 132/2022** of Amalapuram Town Police Station, Dt. 22-05-2022	Summons Stage	**U/S 341, 188, R/W 34 IPC Section 32 of Police Act of Amalapuram Town PS** On 22nd May, 2022 at about 11.00 am the accused placed a Dharna at Ambedkar Statue near Black bridge, Amalapuram as per the instructions of the Telugudesam Party with a demand to arrest the Anantha Babu and caused obstruction to the traffic by violating section 30 of Police Act.

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl. No.	Name of Court & date (s) of Order (s)	DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED	MAXIMUM PUNISHMENT IMPOSED
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL

పెద్దేవంలో వైసిపి శ్రేణులతో సమావేశం

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండలంలోని పెద్దేవం గ్రామంలో బుధవారం తూర్పుగోదావరి జిల్లా వైసిపి ప్రచార కార్యదర్శి తోట రామకష్ణ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేంలో తోట రామకృష్ణ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి శ్రేణులంతా ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంఎల్ఎగా తలారిని వెంకట్రావు, ఎంపీగా గూడూరి శ్రీనివాస్ విజయానికి కృషి చేయాలని అన్నారు. సమావేశంలో తోట రామకృష్ణ తో పాటు వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా వెంకటస్వామి, మండల ప్రచార కార్యదర్శి నామా ప్రకాశం, సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకన్నాయుడు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం వైసిపి నాయకులు ఒంటెద్దు వెంకన్నాయుడు పుట్టినరోజు వేడుకలు బుధవారం ఆయన స్వగహంలో జిల్లా వికలాంగుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు నాగారపు పరుశురాముడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో వెంకన్ననాయుడు ఘనంగా కేక్ కట్ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పినిపే విశ్వరూప్ వెంకన్న నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో హేమంత్ రెడ్డి నాయుడు, తిక్కా బాబి, సాధనాల విఘ్నేశ్వరరావు, బొంతు శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, అయితాబత్తుల సురేష్, సత్య దుర్గ, మోటూరి వెంకటేశ్వరరావు, రవి ప్రసాద్, తేజ, పెట్ట సత్య నారాయణ, శివ, నల్లా సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న నాయుడు పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న మంత్రి విశ్వరూప్

సిరా చూపిస్తున్న ఉద్యోగులు, ఆర్ఓ చైత్ర వర్షిణి

ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ వినియోగం

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం నియోజకవర్గం పాలచర్ల బివిసి ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా 216 పోలింగ్ కేంద్రాల పరిధిలో 512 మంది ఉద్యోగులు బుధవారం ఓటు హక్కు వినియోగించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.చైత్ర వర్షిణి తెలిపారు. దీనిలో ఉపాధ్యాయులు, ఒపిఓతో పాటు తదితర శాఖల అధికారులు ఉన్నారని చెప్పారు.

పోలింగ్ ఏర్పాట్లపై పరిశీలకుల సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఆవరణలో స్ట్రాంగ్ రూమ్ సిద్ధ: చేశామని, దీనికి అనుగుణంగా కౌంటింగ్ కోసం టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. దీనిపై ఎస్‌పి పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో 19 మండలాలు, మూడు పురపాలక సంఘాల పరిధిలో 1,513 పోలింగ్ కేంద్రాల్లో భద్రతా సిబ్బందితోపాటు అనుబంధ శాఖల ఉద్యోగులను నియమించామన్నారు. కౌంటింగ్ నిర్వహించి ప్రక్రియ, నియమించిన సిబ్బంది, సిసి కెమేరాలు ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్స్ సేవలు అందిస్తారని తెలిపారు.

పాలిసెట్ ఫలితాల్లో తిరుమల టాప్

(మొదటి పేజీ తరువాయి)

స్టేట్ 24వ ర్యాంకును, యడ్లూరి కష్ణ చైతన్య స్టేట్ 40వ ర్యాంకును, నల్లబోతుల షణ్ముఖ సాయినాధ్, మద్దు సూర్యదేవ్, చింతపల్లి భార్గవ శ్రీ వెంకట గణేష్, తొండ ప్రీతిక శరణ్య స్టేట్ 42వ ర్యాంకును సాధించారని ఆయన తెలిపారు. టాప్ 20లో 7 ర్యాంకులు, టాప్ 50లో 15 ర్యాంకులు, టాప్ 100లో 24 ర్యాంకులు సాధించి అత్యుత్తమ ఫలితాలను పొందారని ఆయన అన్నారు.

* In the case of election to council of States or election to legislative council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **AITHABATHULA ANANDARAO**
Contesting Candidate of TELUGU DESAM PARTY for
44-Amalapuram (SC) Assembly Constituency

ఇవిఎంలకు పటిష్టమైన భద్రత

ప్రజాశక్తి - కాకినాడ

భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాకినాడ సిటీ ఆర్ఒ జె వెంకటరావు

పోలింగ్ అనంతరం ఇవిఎంలను భద్రపరిచేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు ఆదేశించారు. బుధవారం జెఎన్టియుకె ఆవరణలోని సివిల్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లను ఆయన సందర్శించారు. సిటీ పరిధిలో 234 పోలింగ్ బూత్‌లలో జరిగే ఓటింగ్ అనంతరం మే 13వ తేదీ సాయంత్రం ఇవిఎంలను తరలించే జెఎన్‌టియుకె వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను అధికారులతో కలిసి సమీక్షించారు. ఆయా పోలింగ్‌స్టేషన్ల నుంచి తీసుకువచ్చే ఇవిఎంలు, ఇతర సామాగ్రి కోసం 15 రిసీవింగ్ కౌంటర్లను ఏర్పాటు చేసే అంశంపై చర్చించారు. వాటికి పటిష్ట భద్రత కల్పించడంతోపాటు అక్కడ విధుల్లో ఉండే ఎన్నికల ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కల్పించాల్సిన సౌకర్యాలపై ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ ఎస్ఇ పి.సత్యకుమారి, ఎఇ రమేష్‌బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో గృహాలు

ప్రజాశక్తి - సామర్లకోట

కోదండరామపురంలో పచారం నిర్వహిస్తున్న చినరాజప్ప

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందిస్తామని టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప హామీ ఇచ్చారు. బుధవారం సామర్లకోట పిఠాపురం రోడ్లో ఉన్న టిడ్కో ఇళ్లను అక్కడ ఉన్న లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. అలాగే స్థానిక కోదండ రాంపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి ప్రభుత్వం హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందకుండా వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, వాటిని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అందిస్తామని అన్నారు. సంక్షేమం పేరుతో అన్ని వర్గాలను మోసం చేసిన వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు అడబాల కుమారస్వామి, నిమ్మకాయల కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ పితాని సూర్యనారాయణ, అందుగుల జార్జ్ చక్రవర్తి, ఎండి సైపుల్ల, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రౌతులపూడిలో రోడ్డు షో

ప్రజాశక్తి - రౌతులపూడి

టిడిపి ప్రత్తిపాడు నియోజవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభ, జనసేన కాకినాడ పార్లమెంటు అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజయం కోరుతూ బుధవారం రౌతులపూడిలో రోడ్డు షో జరిగింది. జనసేన నాయకులు కరణం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకబడిపోయిందన్నారు. రాష్ట్రాన్ని పురోభివృద్ధివైపు తీసుకెళ్లాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. కావున ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కూటమి బలపర్చిన అభ్యర్థులు వరుపుల సత్యప్రభ, తంగెళ్ల ఉదయ్ శ్రీనిఆస్ గుర్తులు సైకిల్, గాజు గ్లాసులపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

అబద్దాలతో అధికారంలోకి రాలేరు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులు ఆబద్దాలతో అధికారంలోకి రాలేరని సినీ హాస్యనటుడు గౌతమ్ రాజు అన్నారు. బుధవారం వైస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి విజయానికి తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కాకినాడ జిల్లా వాసిగా వైసిపి అభ్యర్థుల విజయం కోసం ప్రచారంలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

సమ్మర్ క్యాంపులో ఉత్సాహంగా బాలలు

సమ్మర్ క్యాంపులో శిక్షణ ఇస్తున్న శ్రీనివాస్

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో 2వ రోజు బుధవారం బాలలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 150 మంది బాలల పాల్గొన్న ఈ క్యాంపులో ఉపాధ్యాయులు శివశంకర్ లెక్కలు సబ్జెక్టులో అవగాహన కల్పించారు. సైన్స్ అంశాలపై బుద్దా శ్రీనివాస్, డ్రాయింగ్‌లో విమలారాణి తదితరులు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్న బాలలందరికీ వెలగా త్రిపుర పుట్టినరోజు సందర్భంగా స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్‌కుమార్, దారపురెడ్డి కృష్ణ, కూనిరెడ్డి నరసింహమూర్తి, అమృత నమ్రత, మంజుల ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న శివన్నారాయణ, ఎంపిపి సునీత

పి. మల్లవరంలో శివన్నారాయణ ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు, ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్‌ల గెలుపు కోసం మాజీ సర్పంచ్ కుడుపూడి శివన్నారాయణ పి.మల్లవరంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అంధకారమయం అయ్యిందన్నారు. అటువంటి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కావాల్సివుందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు దాట్ల సుబ్బరాజు, గంటి హరీష్ మాధుర్‌లకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి రాయుడు సునీత, టిడిపి, జనసేన నాయకులు అత్తిలి బాబూరావు, రాయుడు గంగాధర్, మట్టపర్తి నూకరాజు, ఉంగరాల బూరిబాబు, విఆర్‌ఎన్‌బి.ప్రసాద్, విల్ల సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RAMACHANDAPURAM

I.A. No.222/2024 in O.S.No.153/2024

Between:
Bikkina Kodanda Rama Chowdary and 11 others ...Petitioners/Plaintiffs
and
Neduri Jagjeevan Rao and 4 others ...Respondents/Defendants

To: Respondents:

1) Neduri Jagjeevan Rao, S/o. Chettayya, aged 49 years, Agriculture, R/o. D.No.3-40, Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R.Ambedkar Konaseema District.
2) Juttuka Samuel, S/o. Pagelu, aged 55 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema District.
3) Juttuka Mariyadasu, S/o. Pagelu, aged 53 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema District.
4) Mandapalli Dorababu, S/o. Yashiah, aged 40 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema Dist.
5) Neduri Padmanabham, S/o. Subbarao, aged 45 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema Dist.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్స్ అందరు కలిసి 1 to 5 రెస్పాండెంట్స్‌పై చోడవరం గ్రామంలో గల సర్వే నెం.284లో య.0.39 సెంట్లు, సర్వే నెం.286లో య.1.22 సెంట్లు, సర్వే నెం.277లో య.1.77 సెంట్లు వెరశి య.3.38 సెంట్లు భూమిని (స్మసానాన్ని) ఆనుకొనియున్న వారి తాలూకు వ్యవసాయ భూమిలోనికి అక్రమ ప్రవేశ ప్రయత్నాలను నిరోధించాలని కోర్టువారిని కోరుతూ టెంపరరీ ఇంజంక్షన్ ఉత్తర్వుల కొరకు పిటిషన్ దాఖలు చేసినారు. అయితే ఈ విషయములపైన ఉదహరించిన 1 to 5 రెస్పాండెంట్స్ మాత్రమే కాకుండా చోడవరం గ్రామస్తులులలో ఎవరికైనను పై విషయములపై ఏ విధమైన అభ్యంతరములు ఉన్నను పైన తెల్పిన ప్రొసీడింగ్స్ పార్టీగా జాయిన్ అయ్యి పిటిషన్ గ్రంధమును నడుపుకోవచ్చునని శ్రీ కోర్టువారు ఆదేశించడమైనది. శ్రీ కోర్టువారు సదరు టెంపరరీ ఇంజంక్షన్ పిటిషన్‌ను ది.**20-06-2024** తేదీకి వాయిదావేసినారు. ఆరోజు ఉదయం **10.30** ని॥లకు పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని 1 to 5 రెస్పాండెంట్స్ మరియు చోడవరం గ్రామ కాపురస్తులు ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల పై పిటిషన్ నడుపుకొనవచ్చునని ఇందుమూలంగా తెలియజేయడమైనది. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానంచబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

Dr.మేడపాటి ధర్మారెడ్డి, అడ్వకేట్
ప్రతాప్‌నగర్, కాకినాడ, సెల్: 8099505050

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RAMACHANDAPURAM

O.S.No.153/2024

Between:
Bikkina Kodanda Rama Chowdary and 11 others ...Plaintiffs
and
Neduri Jagjeevan Rao and 4 others ...Defendants

To: Defendants:

1) Neduri Jagjeevan Rao, S/o. Chettayya, aged 49 years, Agriculture, R/o. D.No.3-40, Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R.Ambedkar Konaseema District.
2) Juttuka Samuel, S/o. Pagelu, aged 55 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema District.
3) Juttuka Mariyadasu, S/o. Pagelu, aged 53 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema District.
4) Mandapalli Dorababu, S/o. Yashiah, aged 40 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema Dist.
5) Neduri Padmanabham, S/o. Subbarao, aged 45 years, Agriculture, R/o. Patapeta, Near Jagjivanram Statue, Chodavaram Village, Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema Dist.

పై నెంబరు దావాలో వాదులు అందరు కలిసి 1 to 5 ప్రతివాదులపై చోడవరం గ్రామంలో గల సర్వే నెం.284లో య.0.39 సెంట్లు, సర్వే నెం.286లో య.1.22 సెంట్లు, సర్వే నెం.277లో య.1.77 సెంట్లు వెరశి య.3.38 సెంట్లు భూమిని (స్మసానాన్ని) ఆనుకొనియున్న వారి తాలూకు వ్యవసాయ భూమిలోనికి అక్రమ ప్రవేశ ప్రయత్నాలను నిరోధించాలని కోర్టువారిని కోరుతూ టెంపరరీ ఇంజంక్షన్ ఉత్తర్వుల కొరకు దావా దాఖలు చేసినారు. అయితే ఈ విషయములపైన ఉదహరించిన 1 to 5 ప్రతివాదులు మాత్రమే కాకుండా చోడవరం గ్రామస్తులులలో ఎవరికైనను పై విషయములపై ఏ విధమైన అభ్యంతరములు ఉన్నను పైన తెల్పిన ప్రొసీడింగ్స్ పార్టీగా జాయిన్ అయ్యి దావా గ్రంధమును నడుపుకోవచ్చునని శ్రీ కోర్టువారు ఆదేశించడమైనది. శ్రీ కోర్టువారు సదరు దావాను ది.**20-06-2024** తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం **10.30** ని॥లకు పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని 1 to 5 ప్రతివాదులు మరియు చోడవరం గ్రామ కాపురస్తులు ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల పై దావా నడుపుకొనవచ్చునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానంచబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

Dr.మేడపాటి ధర్మారెడ్డి, అడ్వకేట్
ప్రతాప్‌నగర్, కాకినాడ, సెల్: 8099505050

In the Court of the IVth Additional Junior Civil Judge at Kakinada

O.S. No. 654/2023

Between:
Kommoju Siva Sanyasi Rao ***...Plaintiff***
AND
Duvvapu Ganesh ***...Defendant***

To:
Duvvapu Ganesh, S/o. Satyanarayana, aged 27 years, Employee in (Blue Star Air Conditioner), R/o. D.No. 12-2-34/8, Ramayya Street, Suryarao peta, Kakinada, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనకుండా ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 17-05-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

యనమల రామం, అడ్వకేట్
డోర్ నెం. 4-35, సుందర్‌నగర్
సర్పవరం జంక్షన్, కాకినాడ
సెల్: 9848442583

BEFORE THE CHITARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM

DISPUTE NO. 142 OF 2018

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira, Khammam District, Represented by its Branch Foreman, CH. Narasimha Rao, S/o, Gurulingam, Age:32 Years, Occ. Foreman Of above.
.........DISPUTANT

VERSUS

Mr. Vemu Ramesh, & 03 Others

To

Opponent No.2. Peruri Veera Babu, S/o. Suryanarayana, Age:34years, Occ: Trackmen- IV(SCR), R/o.H.No.3-44,Vakthippa village, U.Kothapalli Post, East Godavari District.A.P.

Opponent No.4. Sodagiri Sekhar Babu, S/o.Bhaskar Rao, Age:30 years, Occ: Trackmen-IV (SCR), R/o.H.No.1-109, Nidhanapuram village, Madhira Mandal, Khammam District.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 49,042/- against you and others and where as the above Arbitration/Dispute is posted to 21.05.2024 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

This may be published in newspapers and TV from the day following the last date for withdrawal of candidate and up to two days before the date of poll

FORMAT-C1

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgement Dt.25-09-2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Others Vs Union of India and other)

Name and Address of Candidate: YADLA RAJESH
S/O.RAJU, D.No.4-54,
Ambedkar Veedhi, Vemulapalli Village,
Mandapeta Mandal,
Dr.B.R.Ambedkar Konaseema District, A.P.533308

Name of the Political Party : LIBARATION CONGRESS PARTY
(Independent candidate should write "Independent" here)

Name of the Election: GENERAL ELECTIONS-2024

Name of the Constituency: **07 - AMALAPURAM (SC) PARLIAMENT SEGMENT**

I, YADLA RAJESH , a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents

(A) Pending criminal cases.

S.No.	Name of the Court	Case No. and Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of |Offence(s)
1	Judicial First Class Magistrate- Alamuru	C.C.No.1524/2022, Cr.No.144/2022, Mandapeta Rural P.S.	U/S.324, 506 r/w 34 I.P.C. Bet caused Simple Injury

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

S.No	Name of Court & Date(s) of Order(s)	Description of Offence(s) & Punishment imposed	MAXIMUM PUNISHMENT IMPOSED
1	Not Applicable	Not Applicable	Not Applicable

In the case of election to council of states or election to legislative council by MPs, mention the election concerned in place of name of constituency.

Sd/ YADLA RAJESH

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికాలి

ప్రజాశక్తి-అమలాపురం

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు పలకాలని గిడుగు రుద్రరాజు అన్నారు. అమలాపురం లో రాజమహేంద్రవరం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఎన్‌డిఎ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. మోడీ విధానాలు దేశానికి నష్టమని అన్నారు. లెఫ్ట్ ఐడియాలాజీ కలిగిన పవన్ ఎన్‌డిఎతో జతకట్టడం విడ్డూరమన్నారు. నోటా కంటే తక్కువ ఓట్లు వున్న బిజెపి కి 6 ఎం పి స్థానాలు ఇవ్వడం మరింత దారుణమని గిడుగు అన్నారు. కేంద్రానికి పలు బిల్లులకు మద్దతు ఇచ్చిన వైసిపి కూడా దోషేనని అన్నారు. పాత్రికేయుల సమావేశం లో అమలాపురం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జంగా గౌతమ్, అమలాపురం కాంగ్రెస్ అభ్యర్థి అయితాబత్తుల సుభాషిణి, ముమ్మిడివరం అభ్యర్థి పాలేపు ధర్మారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబీ, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న తోట నరసింహం

నియోజకవర్గ అభివృద్ధికి కృషి : తోట

ప్రజాశక్తి-గోకవరం

రానున్న ఎన్నికల్లో వైసిపి గెలిపించినట్లయితే జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామని వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి తోట నరసింహం అన్నారు. బుధవారం గోకవరంలోని గోపికృష్ణ కళ్యాణమండపంలో నిర్వహించిన నూర్ భాషా ముస్లిం ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి తోటనరసింహం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లింలకు రిజర్వేషన్ తొలగిస్తామని ప్రకటనలు చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపిని గెలిపించినట్లయితే ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు యధావిధిగా కొనసాగిస్తామని తోట నరసింహం అన్నారు. ఈ సమావేశం అనంతరం తోట నరసింహం గోపాలపురం, ఇటికాయలపల్లి, గోకవరం కొత్తపల్లి, కామరాజుపేట గ్రామాల మీదగా రోడ్ షో నిర్వహించారు. కార్యక్రమ ంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ముస్లింలు పాల్గొన్నారు.

నెహ్రూకు మద్దతు తెలిపిన సంత మార్కెట్ వ్యాపారులు

గోకవరం : కూటమి బలపరిచిన జగ్గంపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి జ్యోతుల నెహ్రూకు గోకవరం సంత మార్కెట్ వ్యాపారస్తులు బుధవారం కలిసి తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే చిరు వ్యాపారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ ఖర్చులతో సంత మార్కెట్ నిర్మిస్తామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు మరికొద్ది రోజులు ఉండడంతో చిరు వ్యాపారులంతా తమ మద్దతును ఇవ్వాలని నెహ్రూ కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్‌సి సెల్ సెక్రెటరీ గునుపే భరత్. మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు పాలూరి బోసుబాబుతో పాటు సంత మార్కెట్ వ్యాపారస్తు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైసిపి నాయకుల ప్రచారం

ఉండ్రాజవరం : మండలంలోని పసలపూడి, పాలంగి గ్రామాల్లో వైసిపి గ్రామ నాయకులు బుధవారం గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిడదవోలు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడు, రాజమహేంద్రవరం వైసిపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ల ఎన్నికల గుర్తు ఫ్యాన్ పై రెండు ఓట్లు వేసి, వారికి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. పాలంగిలో రజక సంఘం సంఘస్తుల సమావేశంలో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పసలపూడి సర్పంచ్ కట్టా లక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు కట్టా విజయలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ షాజహాన్, గహసారథులు, పాలంగిలో సర్పంచ్ బొక్కా శ్రీనివాస్, పాలాటి శరత్, దొడ్డా సూర్యనారాయణ, గ్రామ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

దుర్గేష్ మద్దుతుగా కుమార్తె ప్రచారం

ఉండ్రాజవరం : మండలంలోని వడ్లూరులో కూటమి బలపరిచి నిడదవోలు నియోజకవర్గ జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి కందుల దుర్గేష్‌కు మద్దతుగా ఆయన కుమార్తె ఈలి శ్రీరంగప్రియ బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల మ్యానిఫెస్టో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా కమలం గుర్తుపై ఓటు వేసి కూటమి బలపరిచిన రాజమహేంద్రవరం బిజెపి ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి ని, గాజు గ్లాస్ గుర్తు పై ఓటేసి కందుల దుర్గేష్ లను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. చివటంలో కూటమి అభ్యర్థి తరపున ఎంపిటిసి సభ్యుడు వేముల వెంకట సత్యనారాయణ, కుదప రమేష్, ముళ్ళపూడి పాండురంగ, 12 వ వార్డు సభ్యులు పి సత్యనారాయణ, తదితర గ్రామ నాయకులు ప్రచారం నిర్వహించారు.

స్వతంత్ర అభ్యర్థి శ్యామ్‌కుమార్ ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలంలో శ్యామ్ ప్రచారం

మండలంలోని సమనస, రంగాపురం గ్రామాల్లో అమలాపురం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్ బుధవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి విజల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఓలుపు కార్మికులు, ఉపాధి హామీ కూలీలును కలిసి తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనకు ఒక అవకాశం ఇచ్చి ఎంఎల్‌ఎగా గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ 29 సంవత్సరాలుగా ప్రజలు మధ్య ఉంటూ రెండు సార్లు సర్పంచ్ గా గెలిచానని ప్రజలు కష్టం తెలిసినవాడిని ఒక్క అవకాశం ఇచ్చి ఎంఎల్ఎ గా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో లింగోలు పెద్దకాపు, యళ్ల జగ్గారావు, ఇంటిపల్లి నాగబాబు, బుడ్డిగ శ్రీను, శివగంగ శ్రీను, యళ్ల భద్రరావు, నాగపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చిట్టిబాబు, గౌతమ్‌ల ప్రచారం

ప్రజాశక్తి-మామిడికుదురు

పి.గన్నవరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల రామజోగేశ్వరరావు ఆధ్వర్యంలో పి.గన్నవరం నియోజకవర్గ జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబు, పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్ లు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పి.గన్నవరం మండల గ్రామాలు మానేపల్లి, నాగులంక, మొండెపులంక, ఎల్.గన్నవరం, పి.గన్నవరం, వై.వి.పాలెం, బెల్లంపూడి, ఊడిమూడి, జి.పెదపూడి, నరేంద్రపురం, రాజులపాలెం, పోతవరం, ముంగండ, ఆర్.ఏనుగుపల్లి, వై.కొత్తపల్లి, కె.ఏనుగుపల్లి గ్రామాల్లో ప్రచార ర్యాలీ నిర్వహించారు. గౌతమ్ మాట్లాడారు. ఈ ప్రచారంలో సిడబ్ల్యూసి సభ్యులు గిడుగు రుద్రరాజుమహ్మద్ ఆరీఫ్, అంబాజీపేట, మామిడికుదురు మండల అధ్యక్షులు నెల్లి వెంకటరమణ, అప్పన శ్రీరామకృష్ణ, శ్రీ మన్నారాయణ, గెడ్డం వెంకటేశ్వరరావు, నేతల నాగరాజు,నాగవరపు నాగరాజు, బొంతు రాజేంద్రప్రసాద్, ఆర్య శ్రీను, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

ముమ్మిడివరం : కూటమి బలపరిచిన ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు, కూటమి బలపరిచిన అమలాపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ లను గెలిపించాలని కోరుతూ నగర పంచాయతీ 15వ వార్డు కౌన్సిలర్ మాదాల నాగ సత్య మంగా కుమారి బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. క్రాప చింతలపూడిలో కౌన్సిలర్ ప్రచారం నిర్వహించి ఎన్నికల్లో సైకిల్ పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈమె వెంట పి.చిన్ని, మాదాల పరంకుశం, గొల్లపల్లి గోపి, చుట్టుగుల్ల తిరుపతిరావు, రామాయణం రాజు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి వరప్రసాద్ ప్రచారం

మామిడికుదురు : కూటమి బలపరిచిన రాజోలు నియోజకవర్గ జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి దేవ వరప్రసాద్ బుధవారం ఈదరాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటా తిరిగి మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు మద్దాల పెద్దకాపు, మండల శాఖ టిడిపి అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

మోడల్ ఇవిఎంలతో అవగాహన

తాళ్లపూడి : రానున్న ఎన్నికల్లో ఎంపి, ఎంఎల్ఎలుగా కూటమి బలపరిచిన భ్యర్థులను గెలిపించాలని కోరుతూ అన్నదేవరపేట గ్రామంలో మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బెండుముక్కలతో ఇవిఎం మిషన్ లా తయారుచేసిన వాటితో ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర, మిత్ర పార్టీల నాయకులు ఐతం మణికంఠ, కలిశెట్టి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

FORMAT-C1
Declaration about Criminal Cases

(As per the Judgment dt. 25th September 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **PATAMSETTI SURYA CHANDRA**
Door No. 1-39, Vinayaka Street,
Kirlampudi Mandalam, Burugupudi

Name of political party : **INDEPENDENT**

Name of the Election : **ANDHRA PRADESH STATE LEGISLATIVE ASSEMBLY - 2024 (GENERAL)**

*Name of the Constituency : **JAGGAMPETA**

I, **PATAMSETTI SURYACHANDRA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal cases.

(A) Pending criminal cases

Sl. No	Name of the P.S.	Cr.No. & Section of Law	FIR No.	Case No. with Name of Court
1	Gandepalli P.S	448, 427, 186, 506, 309 r/w 511 and r/w 34 IPC	220/2023	Not Applicable
2	Jaggampeta P.S	448, 295-A, 309 r/w 511, IPC	302/2023	Not Applicable
3	Jaggampeta P.S	309, 114 r/w 34, IPC	151/2023	Not Applicable
4	Gokavaram P.S	309, 114 r/w 34, IPC	165/2022	Not Applicable
5	Kirlampudi P.S	309, IPC	85/2018	Cr.No. 85/2028 Judicial First Class Magistrate Court of Prathipadu

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENES

Sl. No	Name of Court & date (s) of Order (s)	Description of offence (s) & Punishment imposed	MAXIMUM PUNISHMENT IMPOSED
1	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- **PATAMSETTI SURYA CHANDRA**
Independent MLA Contesting Candidate, Jaggapeta
Andhra Pradesh State Legislative Assembly-2024

FORMAT –C1
(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **VARASALA SATYANARAYANA,** S/o. Narasimha Rao, D.No. 11-109, Chintalacheruvu, Challapalli Village, Uppalaguptam Mandal, Dr. BR Ambedkar Konaseema District-533213

Name of political party : **INDEPENDENT**

(Independent Candidate should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTION-2024 (APLA)**

*Name Constituency : **44-AMALAPURAM (SC) ASSEMBLY CONSITUENCY**

I, **VARASALA SATYANARAYANA** (name of candidate), a candidate for the Above mentioned election,declare for public information the Following Details about my criminal Antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Hon'ble 2nd Addl. District & Sessions Judge, Amalapuram	Cr. No. 159/2022	Case is pending now as no charge sheet filed by the Amalapuram Taluk Police Station	U/s 306, 384 r/w 511, 509 IPC 3(1) 9r)(8), 3) (va) of SCS and STS (POA) Amendment Act-2015 (1/16)
2	Hon'ble 1st Class Magistrate, Kothapeta	CC. No. 583/2017	The case is in trail (pending)	U/S 138 N I Act

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENES

Sl. No	Name of Court & date (s) of Order (s)	DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED	MAXIMUM PUNISHMENT INPOSED
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

ర్యాంపు నిలిపివేయాలని గ్రామస్తుల ధర్నా

ప్రజాశక్తి - సీతానగరం

మునికూడలి ఇసుక ర్యాంపు నిలిపివేయాలంటూ గ్రామస్తులు బుధవారం రాత్రి బైఠాయించారు. ర్యాంపులో రాత్రి వేళ జరుగుతున్న ఇసుక తవ్వకాలు నిలిపి వేయాలంటూ లారీలు, యంత్రాలను అడ్డుకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ అనుమతులు ఇచ్చిన మేరకు నిబంధనలు పాటించకుండా రాత్రి వేళ తవ్వకాలు జరుపుతున్నారని, కూలీలను పెట్టి ఇసుకను లారీల్లో ఎగుమతి చేయకుండా యంత్రాలతో ఎగుమతి చేస్తున్నారని చెప్పారు. ఒక మీటరు లోతు మాత్రమే తవ్వకం జరపడానికి అనుమతి ఉండగా ఏడు మీటర్ల మేర లోతువరకు తవ్వకాలు సాగిస్తున్నట్టు చెప్పారు. పోలీసులకు ఫిర్యాదు చేసారు. సమాచారం తెలుసుకున్న సీతానగరం ఎస్ఐ ఎస్ఐ రామకృష్ణ గ్రామస్తులతో మాట్లాడారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళతానని, అప్పటి వరకు ఆందోళన విరమించాలని కోరడంతో గ్రామస్తులు రెండు గంటల పాటు నిరసన అనంతరం విరమించారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక తవ్వకాలపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

ఎంఎల్‌ఎ గన్‌మెన్, మరొకరికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని తాళ్ళరేవు ముత్యాలమ్మ గుడి వద్ద మెయిన్ రోడ్డుపై బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్‌కుమార్ గన్‌మెన్ సురేష్, మరో యువకుడు విజయ్‌కుమార్ గాయాలపాలయ్యారు. విధులు ముగించుకుని వెళుతున్న గన్‌మెన్ సురేష్, యానం దొమ్మేటి పేటకు చెందిన విజయకుమార్ ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. స్థానికులు గాయాలైన ఇరువురిని తాళ్ళరేవు సిహెచ్‌సికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం, క్షతగాత్రులను ఎంఎల్‌ఎ సతీష్‌కుమార్ పరామర్శించి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate	:	**BANDARU SATYANANDA RAO** s/o (late) Buli Satyam, Door No. 3-24, Vadapalem (V), Kothapeta Mandal of DR.B.R.Ambedkar Konaseema District .
Name of political party	:	**TELUGU DESAM** (Independent candidates should write "Independent" here)
Name of Election	:	**GENERAL ELECTION 2024 [APLA]**
* Name of Constituency	:	**47-KOTHAPETA**

I, BANDARU SATYANANDA RAO (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal Cases

S. No	Name of Court	Case No and dated.	Status of case(s)	Section of the Acts Concerned & brief description of offence(s)
1	XIII Additional Chief Metropolitan Magistrate, Hyderabad, Telangana State.	CC 4252/2022 Date-03-12-2021	For framing charges, Cr.P.NO 10386/2022 filed before the Hon'ble High court of Telangana for stay of all proceedings in CC 4252/2022 and the Hon'ble High Court Granted interim order in I.A 1/2022 to stay all proceedings in CC 4252/2022 on the file of Hon'ble Additional Chief Metropolitan Magistrate, Hyderabad, Telangana State.	Sec. 498(A), 406 I.P.C Sec 3 & 4 of dowry Prohibition Act

(B) Details about cases of conviction for criminal offences

S.No	Name of court & date(s) of Order(s)	Description of offence (s) Punishment imposed	Maximum Punishment imposed
Nil	Not applicable	Not applicable	Not applicable
Nil	Not applicable	Not applicable	Not applicable
Nil	Not applicable	Not applicable	Not applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note:

1. The particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.
2. The matter in newspapers shall be published in font size of at least 12.
3. Details should be given separately for each case in separate rows.
4. If a candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.
5. The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases in Format C-4 along with the account of election expenses within 30 days of declaration of result of election. (a) In case of elections to the Lok Sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned, (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned.

This may be published in Newspapers and TV from the day following the last day for withdrawal of candidature and upto two days before the date of poll

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Sri VENKATA RAJU MADDIPATI**

Name of political party: **TELUGU DESAM PARTY**
(Independent candidates should write "Independent" here)

Name of Election : Legislative Assembly of Andhra Pradesh (State)

*Name of Constituency: **66- GOPALAPURAM (SC)**

I **Venkata Raju Maddipati** , a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) PENDING CRIMINAL CASES

Sl. No	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Not Applicable (Under Investigation)	**Crime No 492/2023 Devarapalli P.S Dt.25-10-2023**	Charge sheet not filed and Sec 41(A) notice issued and Pending Investigation	**U/Sections341,290,504 506,143 r/w149 IPC** Provoked everyone shouted slogans insulting the Chief Minister of AP as Syko povali Cycle ravali, , they stopped the traffic on road along with others
2	Not Applicable (Under Investigation)	**Crime No 243/2023 Gopalapuram P.S Dt.09-10-2023**	Charge sheet not filed and Sec 41(A) notice issued and Pending Investigation	**U/Sections143,188,290 341 r/w 149 IPC** Conducted candle really by caused obstruction to pedestrians' and motorists and also created nuisance to the general public by disobedience to order duly promulgated by the Government along with others
3	Not Applicable (Under Investigation)	**Crime No 187/2023 Tadepalligudem Town P.S Dt. 01-10-2023**	Charge sheet not filed and Sec 41(A) notice issued and Pending Investigation	**U/Sections143,341,188 r/w 149 IPC** formed unlawful assembly and conducted rally programme against the Government for arrest of TDP National party president without permission, conducted rally, violated the promulgated orders along with others
4	Not Applicable (Under Investigation)	**Crime No 468/2023 Devarapalli P.S Dt 29-09-2023**	Charge sheet not filed and Sec 41(A) notice issued and Pending Investigation	**U/Sections 341,153a, 504 ,188,143 r/w149 IPC** Conducted Neerasana Deeksha Programme for regarding to arrest of Ex CM. Sri N. Chandra babu Naidu and shouted slogans insulting the Chief Minister of A.P, stop the traffic on NH-16 during the implementation of Sec 144 of Cr.P.C and performed the creation and provoke people, insisting communal differences, etc along with others
5	Not Applicable (Closed)	**Crime No 456/2023 Devarapalli P.S Dt 09-09-2023**	Not Applicable (Closed as per letter C.No.343 / DCRB D5 / EG / 2024 ,Dt;11-04-2024 from the office, Superintendent of police East Godavari District)	**U/Section 151 of Cr.P.C** Gathering the party cadre to conduct protest and Dharna programme at Devarapali Centre to create agitation regarding arrest of Ex CM. Sri N.Chandra babu Naidu garu and create law and problem

(B) Details about cases of conviction for criminal offences.

Sl.No	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	**Maximum punishment Imposed**
1	Not Applicable	Not Applicable	**Not Applicable**
2	Not Applicable	Not Applicable	**Not Applicable**
3	Not Applicable	Not Applicable	**Not Applicable**

Gopalapuram
02-05-2024

MADDIPATI VENKATA RAJU.
TELUGU DESAM PARTY , MLA CONTESTING CANDITATE
66-GOPALAPURAM, ANDHARA PRADESH STATE LEGISLATIVE ASSEMBLY-2024

Format C-1

(For Candidate to Publish in Newspapers, TV)

Declaration About Criminal Cases

(As per the Judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in H P (Civil) :No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union Of India & Anr.)

Name of address of candidate	:	**MUPPIDI VENKATESWARA RAO** Door No. 11-209, Bhashyam School Road, **DEVARAPALLI - 534313** Devarapalli Mandal, East Godavari District, Andhra Pradesh.
Name of political Party	:	**TELUGU DESAM PARTY**
Name of Election	:	**General Elections to the Andhra Pradesh Legislative Assembly**
* Name of Constituency	:	**54-KOVVUR (SC)**

I **Muppidi Venkateswara Rao** (Name Of Candidate), A Candidate For The Above Mentioned Election, Declare For Public Information The Following Details About May Criminal Antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and date	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Principal Jr. Civil Judge cum Principal Judicial 1st Class Magistrate, Kovvur	Cr. No.493/2023, Devarapalli PS, Devarapalli East Godavari Dist.	**Investigation Pending**	**Sections 341, 290, 504, 506, 143 CrPC r/w 149 IPC** It is alleged that myself and others conducted nirasana programme at Duddukuru regarding arrest of Ex-CM Sri Nara Chandra Babu Naidu by gathering there shouted slogans insulting the Chief Minister of AP and stopped Traffic on Road during implementation of Sec. 144, CrPC.
2	Principal Jr. Civil Judge cum Principal Judicial 1st Class Magistrate, Kovvur	Cr. No. 458/2023, Devarapalli Police Station DEVARAPALLI East Godavari Dist.	**Closed**	**Section 151 Cr.P.C** It is alleged that on 11-9-2023 at 11 AM myself and 24 others gathering to conduct protest and dharna programme at Devarapalli Centre to create agitation regarding arrest of Ex-CM Sri Nara Chandra babu Naidu.
3	Principal Jr. Civil Judge cum Principal Judicial 1st Class Magistrate, Kovvur	Cr. No. 455/2023 Devarapalli Police Station Devarapalli East Godavari Dist	**Closed**	**Section 151 Cr.P.C,** It is alleged that on 9-9-2023 at 6 AM at Devarapalli Village myself and Party Cadre gathering to conduct protest and Dharna at Devarapalli Centre to create agitation regarding arrest of Ex-CM Sri Nara Chandra Babu Naidu.
4	Principal Jr. Civil Judge cum Principal Judicial 1st Class Magistrate, Kovvur	Cr. No 244/2023 Gopalapuram Police Station Gopalapuram East Godavari Dist.	**Under Investigation**	**Under Section 143, 188, 290 r/w 34 IPC** It is alleged that on 9-10-2023 at 18.30 hours at Gopalapuram Village myself and 27 others and TDP & Janasena Cadre Gopalapuram Constituency conducted Candle Rally by causing obstruction to pedestrians and Motorists and created Nuisance to general Public by disobedience to the order duly promolgated by Government.
5	2nd Addl. Judicial 1st Class Magistrate, Tadepalligudem	Cr. No. 229/2023, Nallajarla Police Station NALLAJARLA East Godavari Dist.	**Under Investigation**	**Under Section 143, 188, 290, 341 r/w 149 IPC** It is alleged that on 14-10-2023 between 6.30 pm to 8.30 pm at Jagannadhapuram Village in Nallajerla Mandal myself and others conducted protest through Candle Rally without permission and caused obstruction to the Pedestrians and Traffic and also created nuisance to general public by disobeying the orders duly promolgated by Government.
6	**STC 108/2021** 2nd Addl. Judicial 1st Class Magistrate, Tadepalligudem	Cr. No. 450/2021 Nallajarla Police Station NALLAJARLA East Godavari Dist.	**Charge Sheet Filed**	**U/s 151 of Cr. P.C u/s 269, 271 IPC and 51 (a) DMA, 2005** It is alleged that on 9-9-2021 at 6.30 pm at RTC Bus Stand, Nallajerla myself and others conducted Candle rally without wearing masks and disobeying the Government promalgated orders and it causes spread of Covid-19-virus at the above scene of offence on the arrest of Sri Nara Lokesh etc., the S.I. of Police, Nallajerla PS and his staff arrested us to preventive untoward incidents.
7	Principal Jr. Civil Judge cum Principal Judicial 1st Class Magistrate, Kovvur	Cr. No. 429/2021, Devarapalli Police Station DEVARAPALLI East Godavari Dist.	**Closed**	**Under Section 151 Cr.P.C** It is alleged that on 20-10-2021 at 11 AM at Bus Stand Centre, Devarapalli where in myself and 20 others were gathering and tried to go for State Bandh as a protest due to the attack on TDP Leader Pattabhi, gathered to participate in AP State vide Bandh to freeze all Government and Private sectors and stagnation of Public movement to create law and order problem.
8.	Principal Jr. Civil Judge cum Principal Judicial 1st Class Magistrate, Kovvur	Cr. No.30/2020, Devarapalli Police Station DEVARAPALLI East Godavari Dist.	**Closed**	**Under Section 151 Cr.P.C** It is alleged that 20-01-2020 at 7.30 p.m at my House myself was planning to participate to Chalo Amaravathi on the eve of A.P. Assembly obsession and to avert any untoward incidents and to maintain Law and Order, arrested me.
9.	Principal Jr. Civil Judge cum Principal Judicial 1st Class Magistrate, Kovvur	Cr. No. 27/2020 Devarapalli Police Station DEVARAPALLI East Godavari Dist.	**Closed**	**Under Section 151 Cr.P.C** It is alleged that on 19-01-2020 at 6.00 p.m at Devarapalli Centre when myself was planning to participate to Chalo Amaravathi on the eve of A.P. Assembly obsession and to avert any untoward incidents and to maintain Law and Order made preventive arrest.

తరువాయి 9లో...

కాపులను మభ్యపెట్టిన సిఎం

ప్రజాశక్తి - పెద్దాపురం

సమావేశంలో మాట్లాడుతున్న కాపు జెఎసి నాయకులు

సిఎం జగన్ మోసపూరిత హామీలతో కాపులను మభ్యపెట్టారని కాపు జెఎసి అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామ కృష్ణ, ప్రకాష్ అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి కాపుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారన్నారు. కాపు కార్పొరేషన్ పేరుతో కాపు, ఒంటరి, బలిజ, తెలగా కులస్తులకు ఇస్తామన్న వందలాది కోట్లు కాగితాలకే పరిమితం చేశారన్నారు. ఇప్పటివరకు వారికి ఎటువంటి ప్రయోజనం కలగలేదన్నారు. కాపు జెఎసికి ముద్రగడ పద్మనాభంకు ఎటువంటి సంబంధం లేదన్నారు. కాపు జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 45 నియోజకవర్గాలలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థుల విజయం కోసం కృషి జరుగుతుందన్నారు. పెద్దాపురం నియోజకవర్గంలో ఎన్‌డిఎ కూటమి అసెంబ్లీ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌ల గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని వారు ఓటర్లను కోరారు.

ఘనంగా రెడ్ క్రాస్ దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

ప్రశంసాపత్రం అందిస్తున్న కలెక్టర్ నివాస్

ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం జిల్లా రెడ్ క్రాస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ జె.నివాస్, రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు సర్ జీన్ హెన్రీ డ్యూ నాంట్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ ప్రతిజ్ఞ చేశారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని, స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ తలసీమియా దినోత్సవ సందర్భంగా తలసీమియా వ్యాధిగ్రస్తులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రెడ్ క్రాస్ జనహిత జనరిక్ మందుల షాపు, ఆసుపత్రి, రక్త నిధి కేంద్రం, ఐ బ్యాంకు, ఇతర సేవా విభాగాలను ఛైర్మన్ వైడి.రామారావుతో కలిసి కలెక్టర్ సందర్శించి ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ కాకినాడ జిల్లా శాఖ రాష్ట్రంలో అగ్రగామిగా సేవలను అందిస్తున్నందని కొనియాడారు. సంస్థ యొక్క మౌలిక వసతులు కూడా ఉన్నతంగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఛైర్మన్ వైడి.రామారావు మాట్లాడుతూ భారత దేశంలో రెడ్ క్రాస్ ఏర్పడి 100 ఏళ్ళు పూర్తి అయిందని, కాకినాడ శాఖ 96 ఏళ్ళు పూర్తి చేసుకుందని తెలిపారు. అనేక సేవా విభాగాల ద్వారా కాకినాడ జిల్లా శాఖ ప్రజలకు విశిష్ట సేవలను అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కె.శివకుమార్, కోశాధికారి ప్రసాద్‌బాబు, వైద్యాధికారులు డాక్టర్ దుర్గరాజు, రామకృష్ణ రామకృష్ణయ్య, రామమోహన్‌ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న సందీప్‌రాయల్

తంగెళ్లను ఓడించండి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ పార్లమెంట్ స్థానం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌ను ఓడించాలని అనంతపురానికి చెందిన తల్లీ, కొడుకులు పసుపులేటి పద్మావతి, పుపులేటి సందీప్ రాయల్ కోరారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తాను మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించేవాడినని, ఆ సమయంలో ఉదయ్ తీరు నచ్చక ఎన్నోసార్లు జనసేన అధినేత పవన్ దృష్టికి తీసుకెళ్లినా ఏమాత్రం పట్టించుకోలేదని సందీప్‌రాయల్ తెలిపారు. మహిళలను దుర్భాషలాడేవాడని, దీంతో తాను మందలించడంతో తనను ఉద్యోగం నుంచి తొలగించారని అన్నారు. అతను వల్ల సుమారు 42 మంది ఉద్యోగాలు కోల్పోయారని తెలిపారు. ఉదయ్ నిర్వహిస్తున్న వ్యాపార సంస్థలన్నీ తప్పుడు పత్రాలతో నిర్వహిస్తారని, ప్రభుత్వానికి కూడా పన్నులను ఎగ్గొడు తున్నారని ఆరోపించారు. కాకినాడ ప్రజలు మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని సందీప్ సూచించారు.

యువత భవిష్యత్ ప్రశ్నార్థకం

ప్రజాశక్తి - పిఠాపురం

మీడియాతో మాట్లాడుతున్న గిరీష్ వర్మ

వైసిపి పాలనలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని మాజీ ఎంఎల్‌ఎ ఎంవిఎస్‌ఎస్.వర్మ తనయుడు, టిడిపి యువ నాయకుడు గిరీష్ వర్మ అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి పాలనలో చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న యువత కూలి పనులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో ఎపిలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, ఉన్న కంపెనీలు మూసుకుని వెళ్లిపోవడంతో యువత భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిపోయిందన్నారు. గత ఎన్నికలలో జగన్ యువతను మభ్యపెట్టి అధికారం చేపట్టారని, ఇప్పటికైనా యువత మొత్తం మేల్కొని ఈ చీకటి రాజ్యం పోయి వెలుగు రావాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. తద్వార రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, యువతకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. ఈ సమావేశంలో పలువురు టిడిపి యువ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఆర్‌ఒ

నియోజకవర్గ పరిధిలో నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు కృషి చేయాలని రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావు కోరారు. బుధవారం ఆయన డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన ఇవిఎంల పనితీరుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగే అవకాశం ఉందని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దన్నారు. ఇవిఎంల ట్యాంపరింగ్ అనేది అపోహ మాత్రమేనని అన్నారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌కు సంబంధించి అన్ని పార్టీల ప్రతినిధులు ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్‌కు సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కార్యాలయం ఎఒ సుబ్రహ్మణ్యం, రాజకీయ పార్టీల ప్రతినిధులు చింతా శ్రీనివాసరావు, నూనె రామారావు, తదితరులు పాల్గొన్నారు.

సిఎస్‌బి బ్యాంకు వద్ద మజ్జిగ చలివేంద్రం

ప్రజాశక్తి - పెద్దాపురం

మజ్జిగను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

స్థానిక వజ్జులవారి వీధిలోని సిఎస్‌బి బ్యాంకు వద్ద బుధవారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రేణుకాదేవి, వీరబాబు, సత్యనారాయణ, సుకన్య, నానాజీ, రాయుడు పాల్గొన్నారు.

వర్మ ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలో ర్యాలీ చేస్తున్న మాజీ ఎంఎల్‌ఎ వర్మ

రాబోయే ఎన్నికల్లో జనసేన పిఠాపురం నియోజకవర్గ అభ్యర్థి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయం కోరుతూ మాజీ ఎంఎల్‌ఎ వర్మ ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ నిర్వహించారు. బుధవారం ఆటో యూనియన్ సంఘాలకు చెందిన డ్రైవర్లు ప్రచార ర్యాలీ నిర్వహించారు. అలాగే గొల్లప్రోలు మండలం చెందుర్తి, చిన్న జగ్గంపేట, ఎ.విజయనగరం గ్రామాల్లో ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ కూటమి మ్యానిఫెస్టో రాష్ట్ర ప్రజలందరికి శ్రీరామరక్షలాంటిదని అన్నారు. జగన్ 13 లక్షలు కోట్లు అప్పు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాలా తీయించారన్నారు. రాష్ట్ర అభివీద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు.ెండు ఓట్లు కూడా గాజు గ్లాసు గుర్తుకు వేసి ఎంఎల్‌ఎగా పవన్ కళ్యాణ్‌ను, ఎంపీగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, జనసేన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

8వ పేజీ తరువాయి

10.	**CC No. 81/2020** 2nd Addl. Judicial 1st Class Magistrate, Kovvur	Cr. No 241/2019 Gopalapuram Polce Station Gopalapuram East Godavari Dist.	**Summons Stage**	**Under Sections 143, 341, 188 CrPC r/w 34 IPC** It is alleged that on 27-12-2019 at 4.45 pm to 5.05 pm near Check Post Centre, Gopalapuram Village and Mandal myself and 11 others and other TDP Leaders gathered in unconstitutional manner near Check Post, raised slogans against the State Government and Hon'ble Chief Minister finally burnt the effigy of the Hon'ble Chief Minister of AP in an unconstitutional Manner.

(B) Details About Cases Of Conviction For Criminal Offences

Sl. No.	Name of Court date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
---	-NOT APPLICABLE-	-NOT APPLICABLE-	-NOT APPLICABLE-

Muppidi Venkateswara Rao
Telugu Desam Party Candidate
054-Kovvur (Sc) Assembly Constituency

23వ వార్డులో రంగనాగ్ ప్రచారం

రంగనాగ్‌కు హారతులు ఇస్తున్న మహిళలు

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని 23వ వార్డులో సిట్టింగ్ ఎంఎల్‌ఎ, టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప విజయం కోసం ఆయన తనయుడు నిమ్మకాయల రంగనాగ్ ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఆడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, నాయకులు బలుసు వాసు, కంటే బాబు, ఎస్ రెహమాన్, బీ త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

దొరబాబుకు మద్దతుగా చంద్రకళ ప్రచారం

ఇంటింటా ప్రచారం చేస్తున్న చంద్రకళ

ప్రజాశక్తి - సామర్లకోట

వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబును గెలిపించాలని కోరుతూ దొరబాబు సతీమణి చంద్రకళ, కుమార్తె సార్విక ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. బుధవారం పట్టణంలోని 21, 22, 2, 8 వార్డుల్లో వారు పర్యటించి వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికుడైన దొరబాబుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, మహిళా కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో ర్యాంకర్‌ను అభినందిస్తున్న పీఠాధిపతి

పాలిసెట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-యంత్రాంగం

పాలిసెట్ ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. వీరిని పలువురు అభినందించారు.

ఉండ్రాజవరం : ఉండ్రాజవరం మైత్రేయ బుద్ధ విహార ట్రస్ట్, భౌద్ధ ధమ్మ పీఠము, ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పాలిసెట్-2024 లో 511వ ర్యాంకు సాధించిన టి.దిలీప్ చంద్రను పీఠాధిపతి భంతే అనాలయో అభినందించారు. పాలిసెట్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ పరీక్ష కొరకు బౌద్ధ దమ్మ పీఠంలో 120 మందికి ఉచిత కోచింగ్ ఇవ్వగా, 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు గ్రామ పెద్దలు మల్లిన సత్యనారాయణ, బూరుగుపల్లి కళారావులు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కె.పావని దుర్గాంబ 2434, పిఎస్‌డి. మనోహర్ 2781 ర్యాంకులతో పాటు 5000 లోపు ర్యాంకులు 10 మంది,10000 లోపు ర్యాంకులు 10మంది, 20000లోపు ర్యాంకులు 19 మంది, 30000 లోపు ర్యాంకులు 30 మంది, 50000 లోపు ర్యాంకులు 56 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు పాలీసెట్ కోచింగ్ ఆర్గనైజర్ టి.కృష్ణ తెలిపారు. **రామచంద్రపురం :** పాలిసెట్ ఫలితాల్లో మోడరన్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి స్టేట్ ర్యాంకులు సాధించారని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జివి. రావు తెలిపారు. మోడరన్ లో చదువుకున్న పిఎస్.రామతులసి 420 వ స్టేట్ ర్యాంక్, పి.అభిషేక్ రామ్ 555 వ స్టేట్ ర్యాంక్, ఎన్ఎస్‌వివిఎస్.హర్షిత 866, బి.కీర్తి హర్షిని 1687, ఆర్.వెన్నెల సాయి 1902, డి.జ్యోతిక 1974, ఆర్.సత్యశ్రీ 3704, ఎన్. ఝాన్సీ 4674 స్టేట్ ర్యాంకులతో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటారని వివరించారు. పదివేల లోపు 18 మంది ర్యాంకులు సాధించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను మోడరన్ అధినేత లయిన్ జివి.రావు, పాలిసెట్ అధ్యాపక బృందం అభినందించారు. జ్ఞాపికలు నగదు బహుమతులు అందజేశారు.

పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఉపాధి హామీ చట్టం ద్వారా పనిచేస్తున్న వేతనదారులకు పని ప్రదేశాలలో వారికి కనీస సౌకర్యాలైన తాగునీరు, టెంట్లు ఏర్పాటు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స బాక్సులు అందుబాటులో ఉంచాలని ఎంపిడిఒ ఎం.వెంకటేశ్వరరావు క్షేత్ర సహాయకులను ఆదేశించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎపిఒ భారతి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఉపాధి పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేతనదారులకు 300 పైగా వేతనం అందేలా వారిచేత పనులు చేయించాలని పనులు పూర్తి అయిన వెంటనే వేతన్దారుల మస్తర్లు కంప్యూటర్లో నిక్షిప్తం చేసి వారికి ఎప్పటికప్పుడు వేతనం అందేలా చూడాలన్నారు. ఈ వేసవి సీజన్లో ఇప్పటివరకు 46వేల మంది వేతన్దారులకు పనులు కల్పించామన్నారు.

తోపుడు బండ్ల వ్యాపారులకు అండగా ఉంటాం

ప్రజాశక్తి- మండపేట

తోపుడు బండ్ల వ్యాపారులు పడే ఇబ్బందులకు పరిష్కారం చూపించి, అండగా నిలుస్తామని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. పట్టణంలో ఏడిద రోడ్డులో గల ఆర్‌టిసి బస్టాండ్ వద్ద తోపుడు బండ్ల వ్యాపారులతో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి అధికారం లోకి వచ్చాక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకుంటామని వేగుళ్ల హామీ ఇచ్చారు. తోపుడు బండ్ల వ్యాపారులు మాట్లాడుతూ తమకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని అడుగగా వేగుళ్ళ వెంటనే స్పందించి కూటమి అధికారంలోకి రాగానే తోపుడు బండ్ల వ్యాపారులకు స్థలం కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మించటమే కాకుండా వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో వల్లూరి వీర్రాజు, పడాల పూస, కట్టుమేను చిన్ని, గడి రాంబాబు, జొన్నపల్లి సూర్యారావు, నలమాటి వీరబ్రహ్మం, తోపుడు బండ్ల వ్యాపారులు పాల్గొన్నారు.

నేలవాలిన చేలు.. తడిసిన ధాన్యం

- దెబ్బతిన్న అరటి తోటలు
- కూలిన పెంకుటిళ్లు
- పరిశీలించిన వ్యవసాయాధికారులు
- ఆదుకోవాలని రైతుల వినతి

ప్రజాశక్తి-యంత్రాంగం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో మంగళవారం ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. గాలులతో పాటు భారీ వర్షం కురిసింది. దీంతో పలుచోట్ల పండ్ల, కూరగాయల తోటలు, పంట చేలు దెబ్బతిన్నాయి. ధాన్యంరాశులు తడిచి పోయాయి. దెబ్బతిన్న కూరగాయల తోటలను ప్రజాప్రతిని ధులు, నాయకులు, పంట చేలను, తడిచిన ధాన్యం రాశులను వ్యవసాయశాఖ అధికారులు బుధవారం పరిశీలించారు.

రామచంద్రపురం : మంగళవారం కురిసిన భారీ వర్షానికి ఈదురు గాలులకు రైతులకు నష్టం వాటిల్లింది. కె.గంగవరం మండలంలోని పామర్రు హై స్కూల్ గ్రౌండ్‌లో నిల్వ చేసుకున్న ధాన్యం రాశులు నీట మునిగాయి. దీంతో బుధవారం రైతులంతా నీటిని బయటకు దింపుకునేందుకు ప్రయత్నాలు చేశారు. మండలంలో ఇప్పటివరకు 80 శాతం వరి కోతలు పూర్తయ్యాయి. పలుచేట్ల చేలు నేలకొరిగాయి. దెబ్బతిన్న చేలను జిల్లా వ్యవసాయ అధికారులు మండల వ్యవసాయ అధికారులు బుధవారం కె. గంగవరం మండలంలో పర్యటించారు. డిడిఎ జ్యోతిర్మయి, ఎడిఎ రాజశేఖర్, ఏరువాక కోఆర్డినేటర్ నందకిషోర్, మండల వ్యవసాయ అధికారి బలుసు రవి నీట మునిగిన ధాన్యం రాశులను పరిశీలించారు. రైతులు వెంటనే నీటిని దింపుకోవాలని తడిసిన ధాన్యాన్ని బయటకు తెచ్చుకుని ఉప్పు వరి ఊక చల్లుకుని పంటను కాపాడుకోవచ్చుని, అదేవిధంగా రైతులంతా 17 తేమశాతం వరకు ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలి అన్నారు. నేలకొరిగిన వరి చేలపై ఉప్పు చల్లుకోవడం ద్వారా మనకు రాకుండా చూసుకోవచ్చు అని వారు వివరించారు. అదేవిధంగా బాగా తడిసిన ధాన్యానికి ఒక ఉప్పు, ఎండు గడ్డితో కలిపి నిల్వ చేసుకోవడం వల్ల ఉపయోగంగా ఉంటుందని వారు తెలిపారు. మరో వారం రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులంతా అప్రమత్తంగా ఉండాలని సిద్ధం చేసుకుని రాశులపై కప్పుకోవాలని సూచించారు. మండలంలోని కుందూరు, శివల, దంగేరు, కుడుపూరు గ్రామాల్లో వ్యవసాయ అధికారులు పర్యటించి తడిసిన ధాన్యాన్ని పరీక్షించారు రైతులతో మాట్లాడి అధైర్య పడవద్దు అని సూచించారు మంగళవారం కురిసిన భారీ వర్షానికి తామరపల్లి గ్రామానికి చెందిన పెంకే చంద్రమ్మ పెంకుటిల్లు నేలమట్టమయింది. ఈదురు గాలులు, భారీ వర్షానికి కుప్పకూలింది. అయితే ప్రాణనాష్టమేమి జరగలేదు. కూలినయించిన తామరపల్లి సర్పంచ్ తోకలమంగా శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. ఈ విషయాన్ని తహశీల్దార్ దష్టికి తీసుకు వెళ్ళమని అధికారులు వెంటనే స్పందించి బాధ్యత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. **చాగల్లు :** చాగల్లు మండలం లో మంగళవారం ఈదురుగాలుల వలన అరటి తోటలు విరిగిపోయాయని తూర్పుగోదావరి జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి గారపాటి సుబ్బారావు బుధవారం విరిగిన అరటి తోటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అరటి తోటలు నష్టపోయిన ప్రభుత్వం ఆదుకోవాలని గతంలో మంచన్ తుఫాను వలన నష్టపోయిన అరటి రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం రాలేదని మరలా గాలి వాన వల్ల నష్టపోయిన రైతులు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు గుత్తుల శ్రీను చెరుకూరు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం :** భారీ వర్షం మరియు ఈదురుగాలులకు పంట పొలాల్లోని దాన్యం బస్తాలు తడిసి ముద్దయ్యాయి. రైతులు బుధవారం తడిసిన ధాన్యాన్ని ధాన్యపు బస్తాలను ఆరబెట్టుకుని పనిలో నిమగ్నమే ఉన్నారు. ధాన్యము పట్టి వారం రోజులైనా వ్యవసాయ శాఖ సిబ్బంది మిల్లులకు తరలించడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌బికెలకు వెళ్లి అడుగుతుంటే వారు చెప్పే సమాధానానికి పొంతన ఉండటం లేదంటూ రైతులు చెబుతున్నారు. ఉన్నతాది , కారులు మాత్రం గోనె సంచుల్లో పట్టిన ధాన్యాన్ని వెంటనే మిల్లుకు తరలిస్తున్నామంటూ వ్యవసాయ సిబ్బంది చెబుతున్నారు.

కుందూరులో దెబ్బతిన్న చేలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

లొల్లలో తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతు

తామరపల్లిలో భారీ వర్షానికి పడిపోయిన పెంకుటిల్లు

చాగల్లు మండలలో అరటి పరిశీలిస్తున్న సుబ్బారావు

90 శాతం పైగా ధాన్యం కొనుగోలు చేశాం

నియోజకవర్గంలోని నాలుగు మండలాల గ్రామాలలో నూరు శాతం వరి నూర్పడి పూర్తయింది. 90 శాతం పైనే ధాన్యం కొనుగోలు చేశాం. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యాన్ని బస్తాల్లో పట్టిన రోజే హమాలీల చేత ఎగుమతులు చేయించి మిల్లులకు తరలిస్తున్నాం.

-నాగేశ్వరరావు, ఎడిఎ, కొత్తపేట

ధాన్యం బస్తాలు తడిచిపోయాయి

ధాన్యం గోనెసంచుల్లోకి పట్టి వారం రోజులైంది. లొల్ల రైతు భరోసా కేంద్రానికి వెళ్లి అడిగితే లారీ వస్తుంది అని చెబుతున్నారు తప్ప నేటికీ బస్తాలు పట్టుకెళ్ళడం లేదు. మంగళవారం కురిసిన భారీ వర్షానికి ధాన్యం బస్తాలు తడిసి ముద్దయ్యాయి.

- మేడిద సత్యనారాయణ, కౌలు రైతు

స్కానింగ్ సెంటర్ల తనిఖీ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద నున్న జయ కిడ్నీ అండ్ మేటర్నిటీ సెంటర్ మరియు సుధా స్కానింగ్ సెంటర్ లను బుధవారం డిప్యూటీ డిఎంహెచ్ఒ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.రెండు సెంటర్లు తనిఖీ చేసి వారు స్కానింగ్ చేసే విధానమును స్కానింగ్ మిషన్లను పరిశీలించి లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయా లేదా తదితర అంశాలపై పలు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రీహరి, మరియు ఎంపిహెచ్ఒ నాగు, సూపర్‌వైజర్ శ్రీను, ప్రసాద్ పాల్గొనారు.

నాయకుల ప్రచార హోరు

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కొనేందుకు బరిలో నిలిచిన ఎంఎల్ఎ అభ్యర్థులు ప్రచారానికి రాకపోయినప్పటికీ, గ్రామ నాయకుల ప్రచారం మండలంలో హోరెత్తిస్తోంది. నిడదవోలు నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన వైసిపి, కూటమి పార్టీల అభ్యర్థులు నియోజకవర్గం మొత్తం మరోసారి తిరిగి, ఓట్లు అభ్యర్థించే సమయం లేకపోవడంతో ప్రచార బాధ్యతలు గ్రామ నాయకుల భుజాలపై వేశారు. దీంతో ప్రతి గ్రామంలోనూ ఆయా పార్టీల గ్రామ నాయకులు గ్రామాల్లోని గ్రామ సంఘాలు, రైతు సంఘాలు, వివిధ కుల సంఘాల నాయకులను, సభ్యులను కలిసి, ఓట్లను అభ్యర్థిస్తున్నారు. వీటితో పాటు లౌడ్ స్పీకర్ల వాహనాలు గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తున్నాయి. అక్కడక్కడ స్వతంత్ర అభ్యర్థుల ప్రచారం స్వయంగా నిర్వహిస్తుండగా, ఒక స్వతంత్ర అభ్యర్థి మాత్రం తన సొంత రికార్డెడ్ వాయిస్ తో లౌడ్ స్పీకర్ల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు.

FORMAT –C1

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **KONDETI CHITTIBABU**
S/o. Nageswara Rao, Resident of D.No. 5-136, B.S.Murthy Road, Nagaram (V), Mamidikuduru Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist, A.P - 533247.

Name of political party : **INDIAN NATIONAL CONGRESS**
Name of Election : **General Assembly Elections - 2024**
*Name Constituency : **46 - Gannavaram (SC), Assembly Constituency**

I, **KONDETI CHITTIBABU** (NAME of CANDIDATE), A CANDIDATE for the Above mentioned election,declare for public information the Following Details about my criminal Antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court & date(s) of order(s)	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENES

Sl. No	Name of Court & date (s) of order(s)	Description of office(s) & Punishment imposed	Maximum Punishment Impose
1.	Judicial Megistrate of First Class - Razole 11-08-2004 1 st ADDL SESSIONS JUDGE RAJAHMUNDRY on 20-2-2006	TWO YEARS OF R.I & FINE OF RS.2,000/- FOR SEC.403. AND THREE YEARS OF R.I & FINE OF RS.3,000/- FOR SEC.420 IPC.	CRIMINAL APPEAL NO. 143/2004 THE SAID APPEAL DISPOSED BY 1 st ADDL SESSIONS JUDGE RAJAHMUNDRY ON 20-2-2006 AND DIRECTED THE APPELLANT BE RELEASED UNDER SECTION 4 (1) OF P.O. ACT AND EXECUTING BOND FOR Rs.25,000/- WITH TWO SURITIES EACH IN A LIKE SUM AND RECEIVE THE SENTENCE WHEN CALLED UPON DURING A PERIOD OF 3 YEARS AND MEAN TIME KEEP UP PEACE AND GOOD BEHAVIOUR, BY CONCIDERING CHARACTER AND ANTECEDENTS REPORTED BY A.D.P.O AND FINE AMOUNT PAID BY THE APPELLANT ORDER TO BE REFUNDED AFTER EXPIRY OF APPEAL TIME. ACCORDINGLY THE CASE WAS DISPOSED OF.

పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరావు జిల్లాలో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ నెల 13న ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ప్రథమ చికిత్సకేంద్రాలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్య సిబ్బందితో తగిన మందులతోపాటు ప్రథమ చికిత్స కూడా అందించాలని తెలిపారు. ఏదైనా ప్రథమ చికిత్స అవసరం ఉంటే వెంటనే పైఅధికారులకు తెలియపరిచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న వైద్యాధికారు వద్దకు రిఫర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒలు జాన్సన్ రాజు, సిసి రాజు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **MARTAN LUDHAR SODDASI**
S/o. Venkata Ratnam (late)
Door No. 4-82, Bobbili Lanka Village
Seethanagaram Mandal, E.G.Dist.,

Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS**
Name of Elections : **GENERAL ASSEMBLY ELECTIONS 2024**
Name of constituency : **66-GOPALAPURAM**

I, **MARTAN LUDHAR SODDASI**(name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Prl J.F.C.M.Court Rajahmundry	F.I.R.No: 243 / 2021 of Rajanaagaram P.S.	NO CHARGES WERE FRAMED	9 (II) of A.P.G.A., 11 (i) (a) of PCAA For the offence of Gambling
NIL	NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL	NIL

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

MARTAN LUDHAR SODDASI
66-Gopalapuram, SC Constituency, Indian National Congress candidate

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **Sri BONTA SYAM RAVI PRAKASH**
Name of political party : **LIBERATION CONGRESS PARTY**
(Independent candidates should write "Independent" here)
Name of Election : Legislative Assembly of Andhra Pradesh (State)
*Name of Constituency " : **54- KOVVUR (SC)**

I **Bonta Syam Ravi Prakash**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) PENDING CRIMINAL CASES

Sl. No	Name of Court	Case No. and dated	Status of Case (s)	Section(s) of Acts concerned and brief description of offence (s)
1	Not Applicable (Under Investigation)	Crime No. 265/2022 Kovvur Town P.S. Dt. 13-08-2022	Charge Sheet not filed and Sec. 41(a) notice not served and under Investigation	U/Sections 448, 323, 506, R/w 34 IPC Tresspass Voluntarily causes Hurt Criminal Intimidation

(B) Details abiout cases of conviction for criminal offences.

Sl. No	Name of Court & date (s) of order(s)	Description of offence (s) & punishment imposed	Maximum punishment Imposed
1	Not Applicable	Not Applicable	**Not Applicable**
2	Not Applicable	Not Applicable	**Not Applicable**
3	Not Applicable	Not Applicable	**Not Applicable**

Kovvur
02-05-2024

BONTA SYAM RAVI PRAKASH
LIBERATION CONGRESS PARTY, MLA CONTESTING CANDIDATE
54-KOVVUR (SC), ANDHRA PRADESH STATE LEGISLATIVE ASSEMBLY - 2024

FORMAT –C1

(For Candidate to publish in newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES:

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **BHAVANI SANKAR PRASAD MERLA**
Name of political party : **INDEPENDENT**
Name of Election : **LOK SABHA ELECTION-2024**
*Name Constituency : **6-KAKINADA LOK SABHA PARLIAMENT CONSTITUENCY, ANDHRA PRADESH**

I **BHAVANI SANKAR PRASAD MERLA,** S/o. Veeraju Merla, aged 64 years, resident of D.No. 3-1-3, Velangi, Karapa Mandal, Kakinada District, Andhra Pradesh, Pin: 533260, a candidate for the Above mentioned election, declare for public information the Following Details about my criminal Antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
01	Hon'ble IV Additional Judicial Magistrate of I Class, Kakinada	C.C. No. 1018/2023	SUMMONS TO WITNESS	Sec. 506 & 155 (2) of IPC. This case is registered with an allegation that accused candidate threatened the Defacto-complainant when he came to court

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENES

Sl. No	Name of Court & date (s) of Order (s)	DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED	MAXIMUM PUNISHMENT INPOSED
NIL	NIL	NIL	NIL

Place: Kakinada
Date: 03-05-2024 Sd/- **BHAVANI SANKAR PRASAD MERLA**

This may be published in newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

FORMAT-C2

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the Judgment dt. 25-09-2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Others Vs Union of India and another)

Name and address of candidate : **BUGATHA BANGAR RAO**
S/o. Vasantayya, D.no. 6-150,
Lingamparthi Village, Yeleswaram Mandal,
Kakinada District, AP - 533429

Name of political party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST-LENINIST) (LIBERATION)**
(Independent Candidate should write "Independent" here)
Name of the Election : **GENERAL ELECTIONS-2024**
*Name of the Constituency : **06-KAKINADA PARLIAMENT CONSTITUENCY**

I, **BUGATHA BANGAR RAO,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and Status of Case (s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	JFCM-Tuni	CC No. 5/2018	143, 341, 353, 188, 149, IPC
2	JFCM - Prathipadu	PRC No. 12/2022	147, 148, 448, 307, 324, 427 R/w 149 IPC Sec (A) prevention of Cruelty of to animal Act 1960
3	JFCM - Tuni	CR No. 378/2020	341, 307, 452, 427, 436, 354, 353, 323, 188, 147, 148, R/w 149 IPC

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENES

Sl. No	Name of Court & date (s) of Order (s)	Description of offence (s) & Punishment imposed	MAXIMUM PUNISHMENT IMPOSED
1	Not Applicable	Not Applicable	Not Applicable

In the case of election to council of States or election to legislative council by MPs, mention the election concerned in place of name of constituency.

Sd/- **BUGATHA BANGAR RAO**

పోలింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి-గోపాలపురం

గోపాలపురం, నిడదవోలు, కొవ్వూరు నియోజక వర్గాల్లో పోలింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.మాధవీలత బుధవారం పరిశీలించారు. రానున్న ఐదు రోజులు అత్యంత కీలకం అని, ఏర్పాట్ల విషయంలో ఖచ్చితత్వం, జవాబుదారీతనం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. గోపాలపురం డా బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, నిడదవోలు మోడ్రన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొవ్వూరు మావులేటి సోమ రాజు సంస్కృత ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే, 12 పోలింగ్ సామాగ్రి పంపిణీ, 13న పోలింగ్ రోజున నిర్వహించాల్సిన ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు,. మౌలిక సదుపాయాలపై కార్యచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ ముందు రోజున డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలన్నారు. పోలింగ్ రోజున విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు రూట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ సరఫరా చెయ్యడంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, సూచనలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రూట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ వాహనాల ద్వారా తరలించే రూట్ మ్యాప్‌ను కలెక్టర్ పరిశీలించారు. మే 12న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద టెంట్స్, టేబుల్స్, కుర్చీలు, తాగునీటి వసతి, తదితర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. మే 12 సాయంత్రంలోగా నిర్ధేశించిన పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ తరలింపు పూర్తి చెయ్యాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మే 13న పోలింగ్ ముగిసిన తర్వాత రాజానగరం మండలం వెలుగుబందలోని నన్నయ యూనివర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములకు తరలించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ సూచనలు చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, గోపాలపురం ఆర్ఒ కెఎల్.శివ జ్యోతి, నిడదవోలు ఆర్ఒ ఆర్‌వి.రమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ మాధవీలత

పలు గ్రామాల్లో చలమలశెట్టి ప్రచారం

ప్రజాశక్తి -కరప

వైసిపి కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రూరల్ అభ్యర్థి కొరసాల కన్నబాబుతో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. మండల కేంద్రమైన కరప బజార్ సెంటర్లో జరిగిన ప్రచార సభలో సునీల్ మాట్లాడారు. తనకు ప్రత్యర్థులుగా పోటీ చేస్తున్న ఇద్దరు వ్యక్తులు ఇంటర్మీడియట్ పూర్తి చేయకుండానే ఇంజినీరింగ్ చదివాను సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసాను అని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, ఇటువంటి వ్యక్తులను గెలిపిస్తే ప్రజలకు ఏం మేలు చేస్తారనీ ప్రశ్నించారు. మరొకరు రెండు లక్షల పుస్తకాలు చదివాను అని చెబుతారు ఇవన్నీ వింటుంటే నవ్వు వస్తుందనాన్రు. కాకినాడ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివద్ధి చెందే ప్రాంతం అన్నారు. రాబోయే ఐదేళ్లలో 30 వేల నుంచి 40 వేల మందికి ఉద్యోగాలు ఇప్పించే విధంగా ఆలోచన చేస్తున్నామన్నారు. ఐదు నుండి ఆరు వేల మందికి శిక్షణ ఇప్పించి వారికి ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తానే తీసుకుంటానన్నారు. కాకినాడ ప్రాంతంలో ఎంతో తెలివైన ఉత్సాహవంతులైన యువకులు ఎంతో మంది ఉన్నారు వారికి ఆర్థికంగా అండగా ఉండి వారితో స్టార్టప్‌లు చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలు పెట్టించి వారి ద్వారా ఉద్యోగాలు కల్పించే ఆలోచన చేస్తున్నానన్నారు. కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు మాట్లాడుతూ కాకినాడ రూరల్‌లో రూ.3,479 కోట్లతో చేసిన అభివృద్ధిని వివరించారు. తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న చలమలశెట్టి సునీల్, కన్నబాబు

మంత్రి వనితపై దాడికి ఖండన

ప్రజాశక్తి-నల్లజర్ల, దేవరపల్లి

నల్లజర్లలో మంగళవారం రాత్రి తనపై జరిగిన దాడిని వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి, మంత్రి తానేటి వనిత తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ప్రచార ర్యాలీలో వైసిపికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ఈ దాడులు చేశారన్నారు. దేవరపల్లి, గోపాలపురం, నల్లజర్ల మండలాల్లోని ప్రధాన గ్రామాల్లో ప్రచార ర్యాలీకి వచ్చిన ప్రజాస్పందన చూసి ఓర్వలేకనే టిడిపి దాడులు చేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం నిన్న రాత్రి ముగించుకుని నల్లజర్లలో తమ పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం నివాసంలో భోజన సమయంలో టిడిపి కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారని తెలిపారు. గోపాలపురం టిడిపి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు, టిడిపి సీనియర్ నేత ముళ్ళపూడి బాపిరాజు ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలపై మూకుమ్మడి దాడి జరిగిందన్నారు. సుమారు 30 నుండి 40 మంది వచ్చి వైసిపి నేత సుబ్రహ్మణ్యం ఇంటిదగ్గర ఇంటి అద్దాలను, ఫర్నిచర్‌ను, బైకులను టిడిపి నేతలు కార్యకర్తలు ధ్వంసం చేశారన్నారు. ఈ దాడిపై ఇసి వెంటనే తగిన చర్య తీసుకోవాలన్నారు. దళిత మహిళనైన తనకు సిఎం జగన్ రాజ్యాధికారం కట్టబెడితే.. టిడిపి నాయకులు మాత్రం దాడులు చేస్తూ కించపరుస్తూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. చట్టం ఎవరినీ విడిచిపెట్టదన్నారు. గోపాలపురంలో టిడిపి జెండా ఎగరనివ్వబోమన్నారు.

దేవరపల్లిలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

మంత్రి తానేటి వనితపై జరిగిన దాడిని దేవరపల్లి ఎంపిపి కెవికె.దుర్గారావు తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి దాడులకు పాల్పడినవారు వారు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, ఇటువంటి వారికి ఎలక్షన్లో ఓటు వేస్తే సామాన్య ప్రజలను బతకనివ్వరన్నారు. వైసిపి మండల అధ్యక్షుడు కూచిపూడి సతీష్, వైసిపి నాయకులు గడ రాంబాబు, కవల శ్రీనివాస్, దుగ్గిన గంగాధర్, కుండ వెంకటేశ్వరరావు, పత్సా రామ్‌గోపాల్, కడిమి రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాలపురంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మార్టిన్

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా

ప్రజాశక్తి-గోపాలపురం

కాంగ్రెస్ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి మార్టిన్ లూథర్ గోపాలపురంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్టిన్ లూథర్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా రావాలన్నా, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలన్నా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం, ఉచిత విద్య, కేజీ టు పీజీ, ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు పథకాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి జ్యేష్ఠ సతీష్ బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టపర్తి రామ్మోహనరావు, వారా ప్రభాకర్, ఆలపాటి రామ్మోహన్, గన్నిన రామారాయుడు, గుత్తికొండ సూరిబాబు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్లలో ఉద్రిక్తత

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్లలో మంగళవారం రాత్రి వైసిపి అభ్యర్థి, హోమ్ మంత్రి తానేటి వనిత ప్రచారం సందర్భంలో వైసిపికి చెందిన కొంతమంది అల్లరి మూక టిడిపికి చెందిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు ఇంటి వద్ద సైలెన్సర్ తీసేసి అల్లరి చేస్తూ ఎగతాళిగా మాట్లాడి రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. అనంతరం ప్రచారం ముగించుకున్న మంత్రి తానేటి వనితకు మాజీ జెడ్‌పిటిసి వెల్లంకి సుబ్రహ్మణ్యం ఇంటి వద్ద భోజనం ఏర్పాటు చేశారు. ఆమె అక్కడ ఉండగానే ఆ ప్రాంతానికి చేరుకున్న టిడిపి నాయకులు వైసిపి నాయకుల మధ్య జరిగిన వివాదం పొద్దు పోయేసరికి ఒకరిని ఒకరు కొట్టుకునే స్థాయికి వెళ్ళింది. ఈ ఘర్షణలో ఇరు వర్గాలకు గాయాలు కాగా తెలుగుదేశం పార్టీకి చెందిన ఆలపాటి రామకృష్ణ తలకు తీవ్రమైన గాయం అయ్యింది. ఆయనను ప్రాథమిక చికిత్స అనంతరం తాడేపల్లిగూడెం అనంతరం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘర్షణలో మాజీ జెడ్పిటిసి వెల్లంకి సుబ్రహ్మణ్యం ఇంటి వద్ద వస్తువులను టిడిపికి చెందిన అల్లరి మూకలు ధ్వంసం చేశారని అంటున్నారు. ఈ దాడికి సంబంధించి. పోలీసులు ఇరువార్గాల కార్యకర్తలపై కేసులు నమోదు చేసి 144 సెక్షన్ విధించారు. బుధవారం ముళ్ళపూడి బాపిరాజు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లజర్ల మండలంలో వైసిపి చేయించుకున్న పర్సనల్ సర్వేలో ఎనిమిది వేల నుండి 10 వేల వరకు తెలుగుదేశం పార్టీకి మెజారిటీ రానున్నట్లు తెలిసిందని దీంతో దిక్కుతోచని స్థితిలో ఇలాంటి దాడులకు వైసిపి దిగుతోందని ఆయన అన్నారు.

యమపాశంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్

ప్రజాశక్తి-కొత్తపేట

వైసిపి ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలు జరిగితే ప్రజల పాలిట యమపాశంగా మారబోతుందని సీనియర్ న్యాయవాది పప్పుల వెంకట రామ దొర అన్నారు ల్యాండ్ టైటిల్ యాక్టు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా స్థానిక కాపు కళ్యాణ మండపంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ మాట్లాడుతూ నాలుగు నెలల నుండి ఈ యాక్టుపై పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. ఈ యాక్ట్ అమల్లోకి వస్తే ఒక సామాన్యుడు హైకోర్టుకు వెళ్ళవలసి వస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ళ పాటు ప్రజలతో మమేకమై సేవలు చేసిన రిజిస్ట్రేషన్ వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ ఇక ముందు మూతపడబోతున్నాయన్నారు. మన అమ్మాయికి మనం పొలం దానపట్టా దస్తావేజు రాయించాలంటే టిఆర్ఒ నుంచి అనుమతి పొందాల్సి వస్తుందని తెలిపారు.

పల్లం గ్రామంలో దాట్ల సుబ్బరాజు ప్రచారం

గ్రామాల్లో సుబ్బరాజు ప్రచారం

ప్రజాశక్తి కాట్రేనికోన

నియోజకవర్గంలోని పల్లం, చిర్రయానాం, నీలరేవు, గచ్చకాయల పోర గ్రామంలో బుధవారం కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గంలో శివారు ప్రాంతాల్లో ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిలిస్తే పలికే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని, ఎవరూ ఏ ఆపదలో ఉన్నా ముందుకు వచ్చానని గుర్తుచేశారు. గ్రామం అభివృద్ధి చెందాలి అంటే మళ్ళి తనను తిరిగి ఎంఎల్‌ఎగా గెలిపించి శాసన సభకు పంపాలన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ బిసిలకు పెద్ద పీట వేస్తుందని, అందుకే బిసిలకు రక్షణ చట్టం, 50 ఏళ్లకే పెన్షన్, పెన్షన్ నెలకు రూ.4 వేలు పెంచిన ఏకైక పార్టీ టిడిపి అన్నారు. సిఎం వైఎస్.జగన్ పాలనలో బిసి కార్పోరేషన్‌ను ఉత్సవ విగ్రహంగా చేశారన్నారు. కేవలం కార్పోరేషన్ పదవులు ఇచ్చి దానికి ఎటువంటి నిధులు సమకూర్చని ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఓటమి భయంతోనే వైసిపి అభ్యర్థి పొన్నాడ సతీష్‌కుమార్ విచక్షణ మరచి మాట్లాడుతున్నారన్నారు. అన్నదమ్ముల్లా ఉండే కులాల మధ్య చిచ్చు రేపి తద్వారా ఓట్ల లబ్ధి ఆశిస్తున్నారని, అయితే ఈ కుట్రలన్నీ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. గడచిన అయిదేళ్లలో ముమ్మిడివరం నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉండిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగీడి నాగేశ్వరరావు, నడింపల్లి సుబ్బరాజు, దండుపాల్ సత్యం, బొమ్మిడి లింగేశ్వరరావు, దాట్ల పవన్ పాల్గొన్నారు.

చంద్రశేఖర స్వామి గుడి వీధిలో పూడుకున్న డ్రైన్

పేరుకుపోయిన మురుగు నీరు

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని చంద్రశేఖర స్వామి గుడి వీధిలోని మేజర్ డ్రైయిన్లు వ్యర్థాతో పూడిక పోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. మంగళవారం ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి మెజర్మెంట్ వర్షం నీరు మురికి వ్యర్థాలతో నిండిపోయింది. సమీపంలోని ఒక ఇంట్లోకి మురుగునీరు సైతం రావడంతో, మొరుగునీరు తక్కువనే వారు ఇంట్లోకి వెళ్ళవలసిన దుస్థితి నెలకొంది. చిన్నపాటి వర్షం కురిసిన మేజర్ డ్రైయిన్ పూడిక పోయి తీవ్ర దుర్గంధం వెదజల్లడం, దోమల బాధ తరచూ తమకు తప్పడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పూర్తిస్థాయిలో డ్రైయిన్ పూడికలు తొలగించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇంట్లోకి వెళ్ళడానికి మురుగునీరు ఇబ్బంది కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సార్వత్రిక సమరం

భీమవరపు కోటలో రెండు నియోజకవర్గాల ఓటర్లు ఉన్న వీధి ఇదే...

ఒకే వీధి...రెండు నియోజకవర్గాలు

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని భీమవరపుకోట గ్రామంలో ఐదో వార్డుకో ప్రత్యేకత ఉంది. ఈ ఐదో వారులోని ఒక వీధిలోని కొంత మంది కాకినాడ జిల్లాలో, మరి కొంత మంది అనకాపల్లి జిల్లాలో ఉన్నారు. జిల్లాలు వేరు కావడమే కాకుండా వీరి నియోజకవర్గాలు కూడా వేర్వేరుగా ఉన్నాయి. ఐదో వార్డులో ఒక వీధిలోని వారు కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో ఓటర్లుగా ఉండగా మరో వైపు వారు నర్సీపట్నం నియోజకవర్గంలో ఓటర్లుగా ఉన్నారు. ఈ వీధిలోని ఒకవైపు కోటనందూరు మండలంలో భీమవరపు కోట గ్రామస్తులుగా ఉండగా, మరో వైపు వారు నాతవరం మండలం వైబి.పట్నం గ్రామస్తులుగా ఉన్నారు. ఈ ఎన్నికలకు భీమవరపు కోటకు చెందిన 210 మంది తుని నియోజకవర్గంలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అలాగే వై.బి.పట్నానికి చెందిన 199 మంది నర్సీపట్నం నియోజకవర్గంలో ఓట్లు వేయనున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ వైసిపి, టిడిపి మధ్యనే ప్రస్తుతం ప్రధాన పోటీ ఉంది. తుని నియోజకవర్గంలో మంత్రి దాడిశెట్టిరాజా వైసిపి నుంచి బరిలో ఉండగా టిడిపి నుంచి మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు కుమార్తె యనమల దివ్య పోటీలో ఉన్నారు. అలాగే నర్సీ పట్నం నుంచి వైసిపి అభ్యర్థిగా పిట్ల ఉమాశంకర్, టిడిపి నుంచి చింతకాయల అయన్నపాత్రుడు బరిలో ఉన్నారు. ఒకే వీధిలో ఉంటూ ఒకరికొకరు కలిసి ఉంటూ, పండగ వేలల్లోనూ, శుభకార్యాలలో కలిసి ఉండే వైబి.పట్నం, భీమవరపుకోట గ్రామ ప్రజలు ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం వేర్వేరు ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం, వేర్వేరుగా ఓట్లు వేయడంతో ఈ వీధి వార్తల్లోకి ఎక్కింది.

12 , 13 తేదీల్లో ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

ఎంసిఎం ఉత్తర్వుల మేరకే ప్రచురించాలి

- తూర్పు గోదావరి జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సాధారణ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇతరులు, వారికి సంబంధించిన ఎన్నికల రాజకీయ ప్రయోజనం నేపథ్యంలో ప్రింట్ మీడియా (వార్తాపత్రికల)లో మే 12, 13 తేదీల్లో జారీ చేసే ప్రచార ప్రకటనల కోసం మీడియా పర్యవేక్షణా మరియు మీడియా ధ్రువీకరణ (ఎమ్ సి ఎమ్ సీ) విభాగం నుంచి ముందస్తు అనుమతి పొందాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మే 12, 13వ తేదీల్లో వార్తాపత్రికల్లో ప్రచార ప్రకటనలు ప్రచురించుకోవాలంటే రెండు రోజుల ముందుగా అనుమతి పొందడం తప్పని సరి అన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 'మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ)'ని సంప్రదించాలన్నారు. వార్తా పత్రికల యాజమాన్యాలు సైతం ప్రచార ప్రకటనలు ప్రచురించే ముందు తప్పనిసరిగా ఎంసిఎంసి ధ్రువీకరణ పత్రాన్ని పరిశీలించిన తరువాతనే ప్రకటనలు ప్రచురించాలని స్పష్టం చేశారు.

ట్రైనీ ఐపిఎస్‌లకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌పి సతీష్‌కుమార్

ఎన్నికల విధులకు ట్రైనీ ఐపిఎస్‌లు

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నికల విధులకు ట్రైనీ ఐపిఎస్‌లు వచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్‌ను ఎనిమిది మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న సందర్భంలో రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం ఉత్తర్వుల మేరకు హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీలో శిక్షణ పొందుతున్న ట్రైనీ ఐపిఎస్‌లను కాకినాడ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించేందుకు పంపించారు. ఈ మేరకు వారు ఎస్‌పికి రిపోర్ట్ చేశారు. ఎస్‌పి వారితో మాట్లాడారు. కాకినాడ జిల్లా భౌగోళిక, రాజకీయ, సామాజిక పరమైన అంశాలను వివరించారు. ఎన్నికల్లో పోలీసులు నిర్వహించే విధుల్లో స్వయంగా పాల్గొనడం ద్వారా అనేక అంశాలు భవిష్యత్తులో ఉద్యోగ నిర్వహణలో తోడ్పడతాయన్నారు. వీరిని జిల్లాలోని కాకినాడ, పెద్దాపురం పోలీసు సబ్ డివిజన్ ప్రాంతాలకు ఎన్నికల విధులు నిర్వహణలో భాగంగా కేటాయిస్తామని ఎస్‌పి తెలిపారు.

ఆ సమస్యలకు 40 ఏళ్లు

- నేటికీ పరిష్కారానికి నోచుకోని వైనం
- పాలకులు మారుతున్నా ప్రజలకు తప్పని ఇబ్బందులు
- కనీస సౌకర్యాలూ అందని వైనం

రామచంద్రపురం నియోజకవర్గంలో 40 ఏళ్లుగా సమస్యలు తిష్టేశాయి. పాలకులు మారుతున్నా ఆ సమస్యలకు మాత్రం పరిష్కారం దొరకట్లేదు. ఎన్నికల వేళ సైతం నాయకులు సమస్యలను కనీసం ప్రస్తావించకపోవడం అందర్నీ విస్మయానికి గరి చేస్తోంది. అభ్యర్థుల తీరుపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. గెలిచేవారు కనీసం పట్టించుకుంటారా..? లేదా అనే ఆలోచనలో జనం పడ్డారు.

:: ప్రజాశక్తి - రామచంద్రపురం ::

కబేళా ప్రాంతంలో పడేసిన వ్యర్థాలు

• కబేళా సమస్య

రామచంద్రపురం పట్టణాన్ని గత 40 ఏళ్లగా కబేళా సమస్య పట్టిపీడిస్తోంది. పట్టణానికి కేవలం కిలోమీటర్ దూరంలో ఉన్న కబేల పరిసర ప్రాంతాల ప్రజలకు చోడవరం గ్రామస్తులకు నిత్యం రామచంద్రపురం-కాకినాడ వెళ్లే ప్రయాణికులకు తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ రాత్రి పగలు పరిష్కారం లేని సమస్యగా మిగిలిపోయింది దీనినీ వేరే చోటకు తరలించాలని ఎంతమంది నాయకులకు విజ్ఞప్తి చేసిన ఎంతమంది అధికారులను కోరిన సమస్య నేటికీ పరిష్కారం కాలేదు. అదేవిధంగా పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో వర్షాకాలం వస్తే పలు వీధులు జలమయం అవుతూ మునిగిపోతున్నాయి దీనికి శాశ్వత పరిష్కారం నేటికీ లేకపోవడం విశేషం. అదేవిధంగా పట్టణంలోని పలు రోడ్లు పారిశుధ్యం నేటికీ అధ్వానంగానే ఉన్నాయి.

• రైతు బజార్

ద్రాక్షారామంలో రైతు బజార్ ఏర్పాటు చేస్తానని రామచంద్రపురంలో రైతు బజార్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి వేణు వాటిని అమలు చేయలేకపోయారు. అదేవిధంగా ద్రాక్షారామంలో డంపింగ్ యార్డ్ సమస్య తోపాటు పలు గ్రామాలకు నేటికీ స్మశానా లేకపోవడం వలన శ్మశానాలకు రోడ్లు కనీస సౌకర్యాలు లేకపోవడంతో గ్రామాల్లోని ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.

కాజులూరు మండలంలోని అనేక గ్రామాల్లోనూ ఇదే విధమైన సమస్యలతో కొట్టుమిట్టాడు తున్నారు. ఈ సమస్యలు అనేక ఏళ్లగా పట్టిపీడిస్తున్నాయి. పాత తరం నాయకులు నియోజకవర్గం వదిలిపోయినా.. ప్రస్తుతం యువ నాయకులు నియోజకవర్గం పై దృష్టి సారించారు. వీరైన నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కారానికి కషి చేయాలని అన్ని గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల్లో హామీలు మా ట అటుంచి పాత సమస్యలు పరిష్కరించేందుకు నాయకులు సర్వ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

కబేళాప్రాంతం

• రహదారులు

రామచంద్రపురం నదురుబాద రోడ్డు, ఆదివారం పేట- వెల్ల రోడ్డు, ద్రాక్షారామ ఆదివారపు పేట రోడ్డు, దంగేరు వాసాల రేవు రోడ్డు, ఎర్ర పోతవరం- రాళ్లగుంట రోడ్డు, ముచుమిల్లి -చెల్లూరు రోడ్డు, ద్రాక్షారామ- యానం రోడ్డు వంటి అనేక ప్రధానమైన రోడ్లు నేటికీ పూర్తి కాలేదు. రావులపాలెం నుండి యానం వరకు గల ఏటిగట్టు రోడ్డు పూర్తిగా పాడై ఉంది. దీనితో నిత్యం పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

పిల్లర్లకే పరిమితమైన రైల్వేలైను

• కానరాని రైల్వే లైన్

కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ 2004లో ప్రారంభమైన నేటికీ అది పూర్తిగా లేదు. దీనికి కేంద్రం నిధులు ఇచ్చిన రాష్ట్రం నిధులు విడుదలకు చేయకపోవ డంతో నేటికీ రైల్వే నిర్మాణం పనులు పూర్తి కాలేదు కోటిపల్లి గోదావరిలో పిల్లర్లు మాత్రం వేసి వదిలేశారు. ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో అర్థం కాని ప్రశ్నగా తయారైంది. ఈ ప్రాజెక్టు పూర్తి కాలేదు సరి కదా ఇక్కడ రైల్వే వంతెన తో పాటు గోదావరి బ్రిడ్జి పై ప్రయాణికులకు మరో వంతెన నేర్పిస్తామని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ ప్రజలను నమ్మించారు. మంత్రి మాటలు నీటిమూట లని ఐదేళ్ల తర్వాత ప్రజలకు అర్థమైంది.

• తాగునీటి సమస్య

కె.గంగవరం మండలంలో గత 40 ఏళ్లుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. వీటిలో కె. గంగవరం, తామరపల్లి సుందరపల్లి, పాతకోట, మసకపల్లి ఎర్ర పోతవరం, కోటిపల్లి, గ్రామాలు తాగునీటి సమస్యతో కొట్టుమిట్టా డుతున్నాయి. గతంలో కూడా వీటిపై అనేక ప్రతిపాదనలు చేశారు. కాని అమలుకు నోచుకోలేదు. వేసవి వచ్చిందంటే ఈ ప్రాంతాల్లో తాగు నీటి కష్టాలు తప్పడం లేదు. శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పడమే తప్ప నేటికీ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.

రాళ్లుతేలిన ద్రాక్షారామం- ఆదివారపు పేట రోడ్డు

ఓట్లు బదిలీ అయ్యేనా..!

పిఠాపురంలో రోజురోజుకు మారుతున్న సమీకరణాలు

ప్రజాశక్తి - పిఠాపురం

అధికార వైసిపిని గద్దె దించడమే లక్ష్యంగా ఉమ్మడి వ్యూహంతో టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా 2024 సార్వత్రిక ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. పొత్తు కారణంగా నేతలు కలుస్తున్నా..! పార్టీపై అభిమానం పెంచుకున్న కార్యకర్తలు కలిసివస్తారా..! ఒక.పార్టీ నుంచి ఇంకో పార్టీకి ఓటు బదిలీ అవుతుందా...? ఇదే ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

పొత్తులో భాగంగా పిఠాపురం నియోజకవవర్గం నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీలో ఉన్నారు. దీంతో మాజీ ఎంఎల్ఎ వర్మ టిడిపి నుంచి టిక్కెట్ ఆశించి భంగపడ్డారు. ఈ నేపథ్యంలో వర్మ అనుచరులు, టిడిపి నాయకులు, కార్యకర్తల నిరసన రాష్ట్ర స్థాయి వార్తలుగా మారాయి. ఒకానొక సమయంలో స్వతంత్ర అభ్యర్థిగా వర్మ బరిలో దిగే పరిస్థితులు తలెత్తాయి. అయితే టిడిపి అధినేత చంద్రబాబు నుంచి వర్మకు స్పష్టమైన హామీ రావడంతో శాంతించారు. అప్పటి నుంచి పవన్ గెలుపును తన భుజాలపై వేసుకుని ప్రచారంలో పాల్గొంటున్నారు. వైసిపి నుంచి కాకినాడ ఎంపీ వంగా గీత ఎంఎల్ఎగా పోటీలో ఉన్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలుస్తున్నప్పటికీ ప్రధాన పోటీ పవన్, గీత మధ్యనే ఉండబోతోంది.

పార్టీలకు లీడర్ కంటే క్యాడరే ముఖ్యం తమ అభిమాన నేత, పార్టీ పైన ఒకసారి అభిమానం పెంచుకుంటే నాటి నుంచి ఆ జెండాతోనే, ఆ నాయకుడు వెన్నంటే నడుస్తారు. నేతలు చేతులు కలిపినంత ఈజీగా కార్యకర్తలు చేతులు కలపలేరు అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. టిడిపి, జనసేన, బిజెపి పొత్తు పెట్టుకుని నాయకులను ఒక్కటి చేసినప్పటికీ కార్యకర్తల్లో మార్పు కనిపించడం లేదు. దీంతో నాయకుల మధ్య సయోధ్య కుదిర్చినంత ఈజీగా కార్యకర్తల మధ్య సయోధ్య కుదర్చలేకపోతున్నారు. అందుకే మండలాల వారీగా, సామాజిక వర్గాల వారీగా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి నాయకులు కార్యకర్తలను కలిపే ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికీ ఇంకా కార్యకర్తల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది.

ఓట్ల బదిలీ కీలకం

ఏ ఎన్నికల్లో అయిన కూటమి అభ్యర్థులు గెలవాలి అంటే ఓటు బదిలీ అనేది కీలకం. నియోజకవర్గంలో పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీ,ఉప్పాడ కొత్తపల్లి మూడు మండలల్లో మొత్తం 2,31,624 ఓట్లు ఉన్నాయి.వాటిలో 1,15,974 పురుష ఓటర్లు,1,15,647 మహిళ ఓటర్లు, ఇతరులు 3 ఓట్లు ఉన్నాయి. ప్రధాన పోటీ ఉన్న వైసిపి అభ్యర్థి వంగా గీత, కూటమి అభ్యర్థి పవన్‌కళ్యాణ్ ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఆ సామాజిక వర్గ ఓట్లు చీలే అవకాశం ఉంది. టిడిపికి నియోజకవర్గంలో బిసి సామాజిక వర్గాల అండ అదినుంచి కొనసాగుతోంది. పవన్ పోటీలో నిలవడంతో ఆ వర్గాల్లో గందరగోళం నెలకొంది. ఈ గందరగోళనికి కూటమి అడ్డుకట్ట వెయ్యకపోతే ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఎక్కువ. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా బిసి సామాజిక వర్గం ఎవరి వైపు తమ మొగ్గ చూపెడతారో ఆ అభ్యర్థి గెలుపునకు చేరువయ్యే అవకాలు ఎక్కువ ఉంటాయి. టిడిపి, జనసేన పొత్తును నాయకులు, కార్యకర్తలు కోరుకున్నదే. ఇక్కడి వరకు ఎటువంటి ఇబ్బంది లేదు. పార్టీల మధ్య పొత్తు, నాయకుల మధ్య సయోధ్య బాగానే కుదిరిపోయింది. అయితే పార్టీ నుంచి పార్టీకి ఓటు బదిలీ ఎంతవరకు జరుగుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. పూర్తి స్థాయిలో ఓటు బదిలీ చేసుకోగలిగితేనే కూటమి గట్టెక్కుతుంది. లేకుంటే ఓట్లు చీలితే అది అధికార పక్షానికి కలసి వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

3,136 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

ప్రజాశక్తి - కాకినాడ

రెండు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా 4,250 మంది ఉద్యోగులకు 3,136 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ తెలిపారు. బుధవారం కాకినాడ పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న రెండో రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన ఉద్యోగులతో ఆయన మాట్లాడారు. వసతులు, ఓటింగ్ ప్రక్రియపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాకినాడ జిల్లాలో ఎన్నికలు విధులు నిర్వర్తిస్తూ పొరుగు జిల్లాల్లో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈ నెల 7, 8 తేదీల్లో ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. 74 శాతం మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారన్నారు. రెండో రోజు తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలకు చెందిన ఉద్యోగులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు ఈ పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.ఆయన వెంట డిఆర్ఓ డాక్టర్ డి.తిప్పేనాయక్, కాకినాడ కమిషనర్, కాకినాడ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి, జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి జి.శ్రీనివాసరావు ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందిలో మాట్లాడుతున్న కలెక్టర్

మూలారెడ్డి ఆశయాలను కొనసాగిస్తా

మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - బిక్కవోలు

తన తండ్రి మూలారెడ్డి ఆశయాలను కొనసాగిస్తానని మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి మూలరెడ్డి83వ జయంతిని బుధవారం నిర్వహించారు. రామవరం ఆయన స్వగృహంలో మూలారెడ్డి చిత్ర పటానికి రామకృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. కేకును కట్ చేసి పంచారు. అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంచారు. ఈ సందర్భంగా మూలారెడ్డి చిత్రపటాలు పట్టుకుని టిడిపి శ్రేణులు గ్రామంలో శాంతి యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా నల్లమిల్లి మాట్లాడుతూ మూలా రెడ్డి వారసుడిగా తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. మూలారెడ్డి నిర్దేశించిన లక్ష్యాలను ఆశయాలను తామంతా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిరసపల్లి నాగేశ్వర రావు, సుధాకర్ రెడ్డి దత్తుడు శ్రీను, వైజాగ్ శ్రీను, కర్రి శేషారత్నంఅధిక సంఖ్య లో కార్యకర్తలు నాయుకులు పాల్గొన్నారు.

మూలారెడ్డికి నివాళులర్పిస్తున్న రామకృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు

వైసిపి పాలనకు చరమగీతం పాడాలి

ప్రజాశక్తి -కరప

వైసిపి పాలనకు చరమగీతం పాడాలని కూటమి బలపర్చిన జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. కరప మండలం పేపకాయపాలెంలో ఆయన బుధవారం రోడ్‌షో నిర్వహించారు. పలువురు కార్యకర్తలు, నాయకులు ఆయనకు గజమాలతో స్వాగతం పలికారు. కరప, పేపకాయ పాలెం, కూరాడ, వేలంగి గ్రామాల్లో ఈ రోడ్ షో సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ గ్యారెంటీ, ఇక్కడ ప్రజాగళం మేనిఫెస్టో సూపర్ సిక్స్‌లకు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. కూటమి సర్కారు ఏర్పటుతో ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. 13న జరిగే కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ వధ జరగాలని, తద్వారా వైసిపి తుగ్లక్ పాలనకు చరమగీతం పాడాలన్నారు. దేశంలో ఎక్కడా లేని భూ హక్కు చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేసి ప్రజల భూములకు రక్షణ లేకుండా చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ గాజుగ్లాసుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలనపి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ ఎలక్షన్ కో-ఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పలువురు జనసేనలో చేరిక

కాకినాడ రూరల్ రమణయ్యపేటకు చెందిన మాచవరపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏకలవ్య ఎరుకుల సేవా సంఘం అధ్యక్షుడు సుబ్బారావు, ఆ సంఘ సభ్యులు 50 మంది. పెద్దాపురప్పాడు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు యర్రంశెట్టి అన్నవరం, వెలగ వీర భద్ర రావు ఆధ్వర్యంలో జనసేనలోచేరారు. పేపకాయపాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు స్వామి నాయుడు ఆధ్వర్యంలో 50 మంది వైసిపి కార్యకర్తలు వైసిపి కండువాలు కప్పుకున్నారు. వీరికి పంతం నానాజీ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రచారం నిర్వహిస్తున్న పంతం నానాజీ